ఆంధ్రజ్యోతి

ANDHRAJYOTHY


కడప
జిల్లా వార్తలు

5


ఆదివారం 12 మే 2024



ల్యాండ్ టైటిలింగ్ యాక్టుతో..
భూములు హాంఫట్



మీకు కోటి రూపాయుల విలువ స్థలం ఉందనుకున్నాం.. మీరు ఎక్కడో విదేశాల్లో ఉన్నారు.. మీకు తెలియకుండానే ఈ స్థలం మాదంటూ ల్యాండ్ టైటిల్‌యాక్టు ప్రకారం టీఆర్‌వోకు దరఖాస్తు చేసుకుంటారు. మీకు ఈ విషయం తెలియకపోతే ఆ భూమిని మీరు మరిచిపోవాల్సిందే. కోర్టుకు వెళ్లే అవకాశం ఉండదు, కనీసం రికార్డులు కూడా పరిశీలించరు. టైటిల్ రిజిస్ట్రేషన్ అధికారే చెప్పిన వారికే భూమి దక్కుతుంది.


ఆంధ్రప్రదేశ్ భూమి
హక్కుల యాజమాన్య
చట్టము, 2022
(2023 యొక్క చట్టము సంఖ్య 27, తేది 31-10-2023 నుండి అమలుపరచబడినది)
(The Andhra Pradesh Land Titling Act, 2022)

- భూములే కాదు స్థలాలు, ఇళ్లు గోవిందా..
- ఇప్పటికే రూ.కోట్లు విలువ చేసే ఇళ్లస్థలాలు, భూములు కబ్జా
- మళ్లీ జగన్ గెలిస్తే ల్యాండ్ టైటిల్‌యాక్టు అమలు
- అప్పుడు మీ భూములు మీకు ఉండవు
- చంద్రబాబు సీఎం అయితే ల్యాండ్ టైటిల్ యాక్టు రద్దు
- టైటిల్ యాక్టుతో వణికి పోతున్న జనం

(కడప-ఆంధ్రజ్యోతి): ఐదేళ్ల జగన్ పాలనంతా భూకబ్జాలు, దందాలమయంగా సాగింది. ఖాళీ స్థలం కనిపిస్తే చాలు అది వ్యవసాయ పొలమైనా, ప్రభుత్వ భూమి అయినా కాజేస్తూ వచ్చారు. ఇప్పుడు జగన్ తీసుకువచ్చిన ల్యాండ్ టైటిలింగ్‌యాక్టు రైతుల మెడకు ఉరి కానుంది. భూములే కాదండోయ్ స్థలాలు, ఇళ్లు ఏమైనా సరే లాగేసుకునే వీలుంటుంది. ఇప్పుడున్న చట్టం ప్రకారం వందల కోట్లు విలువ చేసే భూములను అప్పనంగా కొట్టేశారు. ఇక కొత్తగా ల్యాండ్ టైటిల్‌యాక్టు అమల్లోకి వస్తే న్యాయస్థానాలకు వెళ్లే అవకాశం కూడా ఉండదు. దీంతో లాండ్‌టైటిల్ యాక్టు అంటేనే ప్రజలు భయంతో వణికి పోతున్నారు.

ల్యాండ్ టైటిల్‌యాక్టు ప్రకారం టైటిల్ రిజిస్ట్రేషన్ అధికారి టీఆర్ వద్దకు వెళ్లాల్సి ఉంటుంది. దీంతో అధికార పార్టీ సిఫారసులతో వారు చెప్పేదే అధికారులు వింటారు. ఏదైనా విలువైన భూమి మీద కన్నేసి ఈ భూమి నాదంటూ టైటిల్ రిజిస్ట్రేషన్ అధికారి వద్ద దరఖాస్తు చేసుకుంటే రెండేళ్ల వరకు ఎవరూ రాకపోతే మొదట దరఖాస్తు చేసిన వ్యక్తికే ఆ భూమిపై హక్కు లభిస్తుంది. అంటే ఎవరైనా విదేశాల్లో ఉన్నవారు. ఉపాధి కోసం గల్ఫ్‌దేశాలకు వెళ్లినా వారికి సంబంధించిన విలువైన స్థలాలు ఇలా కొట్టేసే అవకాశం ఉంటుంది. కనీసం రికార్డులు పరిశీలించకుండానే నోటీసు ఇవ్వకుండానే యాజమాన్య హక్కు టీఆర్వో కల్పించే వీలుంది. దీనిపై న్యాయస్థానాన్ని ఆశ్రయించేందుకు కూడా అవకాశం ఉండదు. అంటే ఇది ఎంత భయంకర యాక్టునో అర్థమవుతుంది. ఒక విధంగా చెప్పాలంటే ఇది సామాన్య జనాల భూములకు దిక్కు లేకుండా పోతుంది. అలాంటి భయంకర చట్టాన్ని జగన్ ప్రభుత్వం తీసుకువచ్చింది. ఇప్పుడు ఈ టైటిల్‌యాక్టుపై జోరుగా జనాల్లో చర్చ జరుగుతుంది. ఈ యాక్టు అమలైతే మా భూములు స్థలాలు పోతాయని జనాలు వణుకుతున్నారు. ఈ చట్టం వద్దంటూ న్యాయవాదులు ఆందోళన చేసినా జగన్ సర్కారుకు చెవిటోడి ముందు శంఖం ఊదినట్లుగా తయారైంది.

జిల్లాలో గతంలో ఏ ప్రభుత్వంలో జరగనన్ని భూ కబ్జాలు జగన్ పాలనలో జరిగాయి. ఇళ్లస్థలాలే కాదు. విలువైన భూములు సైతం కొట్టేశారు. కడపకు చెందిన మాజీ కోఆప్షన్ మెంబరు వేణుగోపాల్‌కు రిమ్స్ సమీపంలో 5 ఎకరాలకు పైగా భూమి ఉంది. అయితే దాన్ని మైదుకూరు చెందిన వైసీపీ ప్రజాప్రతినిధి పేరిట రిజిస్టరు అయ్యింది. వేణుగోపాల్ న్యాయస్థానాన్ని ఆశ్రయించడంతో కేసు నడుస్తోంది. ఈ భూమి విలువ ఎకరా రూ.3 కోట్ల నుంచి రూ.5కోట్ల మధ్య ఉంది. ఇక పెండ్లిమర్రి మండలంలోని వైసీపీ నాయకుడు రామ్మోహన్‌రెడ్డి రాయచోటి బైపాస్ నుంచి రిమ్స్‌కు వెళ్లే దారిలో మామిళ్లపల్లె రెవెన్యూ పొలంలో 4 ఎకరాలు కొనుగోలు చేశారు. అయితే ఆ భూమి వైసీపీ ప్రజాప్రతినిధి అధీనంలోకి వెళ్లిపోయింది. దీనిపై న్యాయస్థానంలో కేసులు నడుస్తున్నాయి. ఇక కడపలో అయితే ఖాళీ స్థలాలను ఇష్టారాజ్యంగా ఆక్రమించేశారు. కడపకు చెందిన ఓ ప్రజాప్రతినిధి మామిళ్లపల్లె రెవెన్యూ పొలంలో రెండు ఎకరాలు ఆక్రమించేశారు. ఇక ఓ చైర్మన్ మామిళ్లపల్లె రెవెన్యూ పొలంలోని రిమ్స్ రోడ్డులో రెండు ఎకరాలు ఆక్రమించాడు. వై జంక్షన్‌లో కూడా తప్పుడు పత్రాలతో ఆక్రమించారని చెబుతారు. ఇక ఓ కుటుంబం ఉద్యోగరీత్యా హైదరాబాదులో నివాసం ఉంటుంది. వారి ఆధార్‌కార్డు మార్పు చేసి వినాయకనగర్ సమీపంలో సుమారు రూ.2కోట్లు విలువ చేసే భూమిని తప్పుడు పత్రాలతో రిజిస్ట్రేషన్ చేయించుకున్నారు. ఈ విషయం ఆలస్యంగా తెలుసుకుని అవాక్కయ్యారు. సీకేదిన్నె మండలంలోని రామరాజుపల్లెకు చెందిన రైతులకు చెందిన భూములను వారికి తెలియకుండానే రిజిస్ట్రేషన్ చేశారు. కడప చిన్నచౌకులో మార్తమ్మ అనే మహిళ పేరిట జీపీ సృష్టించి తప్పుడు పత్రాలతో ఖాళీ స్థలాలు మావంటూ వైసీపీ బ్యాచ్ సెటిల్‌మెంటు చేసుకుంటూ వచ్చారు. వీరిలో కొందరు కోర్టుకు వెళ్లారు. ఇక బద్వేలులో ప్రభుత్వం పేదలకిచ్చిన అటు వైసీపీ నేతలు, రెవెన్యూ సిబ్బంది కలిసి ఫేక్ పట్టాలు సృష్టించి కోట్లాది రూపాయలు స్థలాలు కొట్టేశారు. రికార్డులు ఉన్న వారు న్యాయస్థానానికి వెళ్లారు.

ఇదంతా పాత చట్టం ఉన్నపుడు తమ అధికారాన్ని అడ్డుపెట్టుకొని అడ్డగోలును భూములను ఆక్రమించారు. కడప, సీకేదిన్నె, వల్లూరు, పెండ్లిమర్రి మండలంలో వైసీపీ నేతలు కోట్లాది రూపాయల విలువ చేసే వందల ఎకరాలు ఆక్రమణదారులు చేతుల్లోకి వెళ్లిపోయాయి. ఇక జగన్ ప్రభుత్వం అమలు చేయనున్న కొత్త చట్టం (ల్యాండ్ టైటిలింగ్ యాక్టు) అమలులోకి వస్తే.. భూములకు ఎటువంటి భద్రత ఉండదని చెబుతారు.

జనంలో భయంభయం

జిల్లాలో పెద్దఎత్తున వ్యవసాయ భూములు, స్థలాలు ఆక్రణకు గురయ్యాయి. కడప, బద్వేలు, పోరుమామిళ్ల, వేంపల్లె, సీకేదిన్నె, కమలాపురం, వీఎన్‌పల్లె, పులివెందుల, జమ్మలమడుగు, మైదుకూరు ఇలా అన్ని చోట్ల ప్రభుత్వస్థలాలు, వ్యవసాయ భూములు వైసీపీ నేతలు కొట్టేశారు. అయితే బాధితులు కొందరు న్యాయస్థానాలను ఆశ్రయించడంతో కేసులు నడుస్తున్నాయి. కొత్త చట్టం వచ్చిందంటే న్యాయస్థానం వెళ్లే చాన్స్ ఉండదు. వారసత్వంగా వచ్చిన వ్యవసాయ భూములు అయినా సరే, తినీ తినక కష్టపడి కూడబెట్టుకునే స్థలాలైనా సరే.. ఇది నాదంటూ లిటిగేషన్ సృష్టిస్తే ఇక ఆ భూములపై ఆశలు వదులకోవాల్సిందే. న్యాయస్థానంలో అవకాశం ఉన్నపుడే కోట్లాది రూపాయల విలువ చేసే భూములు కొట్టేశారు. ఇక ఈ యాక్టు అమలు అయితే వక్ఫ్‌బోర్డు భూములు, దేవుని భూములు మింగేస్తారు. ఇప్పటికే కడప, ప్రొద్దుటూరు, బద్వేలు, పోరుమామిళ్లలలో కోట్లాది రూపాయల ఆస్తులు ఆక్రమించారు. ముఖ్యంగా కడపలో అయితే మైనార్టీలే మంత్రులుగా ఉన్నపుడు వక్ఫ్ ఆస్తులు కొట్టేశారు. ఈ యాక్టు అమలైతే ఈ భూములు మావంటూ దేవునిమాన్యం భూములకు దరఖాస్తు చేస్తారు. ఎలాగూ అధికారులు అధికారపార్టీకి ఫేవర్ కాబట్టి సులువుగా ఈ భూములు కొట్టేసేందుకు వీలుంటుందని అంటున్నారు.

చంద్రబాబు వస్తే రద్దు

ప్రజలకు చెందిన ఆస్తులు, పొలాలకు గుదిబండలా మారిన ల్యాండ్ టైటిల్ చట్టాన్ని టీడీపీ అధికారంలోకి వస్తే రద్దు చేస్తామని చంద్రబాబునాయుడు హామీ ఇచ్చారు. ఇప్పటికే ఎన్నికల మేనిఫెస్టో ప్రకటించారు. ఇటు చంద్రబాబు, అటు నారాలోకేశ్, పవన్‌కళ్యాణ్ ల్యాండ్ టైటిల్ చట్టం రద్దు చేస్తామని ఎన్నికల సభల్లో హామీ ఇస్తున్నారు. రైతుల మెడకు ఉరితాడులా మారిన ల్యాండ్ టైటిల్ చట్టంపై ఇప్పటికే జిల్లాలో టీడీపీ నేతలు జనాలకు వివరిస్తున్నారు.



ష్.. గప్‌చుప్

- ముగిసిన ఎన్నికల ప్రచారం
- రేపే పోలింగ్

(కడప - ఆంధ్రజ్యోతి): సార్వత్రిక ఎన్నికల సమరంలో కీలక ఘట్టమైన ఎన్నికల ప్రచారానికి తెరపడింది. 55రోజుల పాటు మోగిన మైకులు శనివారం సాయంత్రం 5గంటల నుంచి మూగబోయాయి. కాగా, ఎన్నికల షెడ్యూలు విడుదలైనప్పటి నుంచి ఊరువాడ, పల్లె పట్నం తేడా లేకుండా అన్ని చోట్ల వాహనాలతో ప్రచారాన్ని హోరెత్తించారు. ఆటోలు, ఇతర వాహనాల ద్వారా, డీజేల ద్వారా ప్రచారం చేపట్టారు. ఎన్నికల్లో టీడీపీ, వైసీపీ, కాంగ్రెస్, సీపీఐ, ఇతర పార్టీల అభ్యర్థులు, స్వతంత్రులు పోటీ చేస్తున్నారు. ఎవరికి తగ్గట్లు వారు ప్రచారం నిర్వహించారు.

రేపే పోలింగ్

సార్వత్రిక ఎన్నికల పోలింగ్ సోమవారం ఉదయం జరగనుంది. జిల్లాలో మొత్తం ఓటర్లు 16,39,066 మంది ఉన్నారు. పురుషులు 8,00,857, స్త్రీలు 8,37,993, థర్డ్ జెండర్స్ 216, వికలాంగులు 18532, 85 ఏళ్ల పైబడిన వారు 7365 మంది ఉన్నారు. జిల్లాలో మొత్తం 2035 పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు చేశారు.

హోరెత్తిన ప్రచారం.. అగ్రనేతల రాక

ఎన్నికల ప్రచారానికి అగ్రనేతలు కడప జిల్లాను చుట్టారు. టీడీపీ అధినేత చంద్రబాబునాయుడు ప్రొద్దుటూరు, కడపలో జరిగిన ప్రజాగళం సభల్లో పాల్గొని కూటమి అభ్యర్థుల గెలుపు కోసం ప్రచారం చేశారు. చంద్రబాబు సతీమణి నారా భువనేశ్వరి బద్వేలు, కడప, ప్రొద్దుటూరు నియోజకవర్గాల్లో నిజం గెలవాలి పర్యటన చేసింది. ఇక సీఎం జగన్ మేమంతా సిద్ధం పేరిట చేపట్టిన బస్సుయాత్ర ఇడుపులపాయ నుంచి బయల్దేరింది. ప్రొద్దుటూరులో తొలి బహిరంగసభ నిర్వహించారు. పులివెందుల, మైదుకూరు, కడప బహిరంగసభలో పాల్గొన్నారు. ఇక ఓటు వేసేందుకు మరోసారి ఆదివారం సాయంత్రం పులివెందులకు రానున్నారు. ఇక పీసీసీ చీఫ్ షర్మిల కడప నుంచి పోటీ చేస్తుంది. ఇప్పటికే ఆమె పర్యటించారు. ఆమెకు మద్దతుగా కాంగ్రెస్ అగ్రనేత రాహుల్‌గాంధీ, కర్ణాటక ఉపముఖ్యమంత్రి డీకే శివకుమార్ ఇతర ముఖ్యనేతలు కడపలో జరిగిన చివరి బహిరంగసభకు హాజరయ్యారు. ఇక ఎన్‌డీఏ కూటమి అభ్యర్థుల కోసం కేంద్రమంత్రి రాజ్‌నాథ్‌సింగ్ ఎర్రగుంట్ల సభలో పాల్గొన్నారు. ఇక కమ్యూనిస్టు నేతలు నారాయణ, రామకృష్ణలు ప్రచారం చేశారు. సీఎం సతీమణి భారతి కూడా పులివెందుల నియోజకవర్గంలో ప్రచారంలో పాల్గొంది.

వైఎస్ కుటుంబం కడప ఓటర్లను



బానిసల్లా చూస్తోంది

- 30 ఏళ్లుగా జనం ఆదరిస్తే.. కడపకు చేసింది శూన్యం
- పదేళ్లు ఎంపీగా ఉన్న అవినాష్‌రెడ్డి ఒక్కసారైనా సమస్యలు ప్రస్తావించారా
- నన్ను గెలిపిస్తే కడపను స్మార్ట్‌సిటీగా చేస్తా
- స్టీలు ప్లాంటు ఏర్పాటుకు కృషి చేస్తా
- కడప-బెంగుళూరు రైల్వే మార్గాన్ని ముందుకు తీసుకెళ్తా..
- ముస్లింల సంక్షేమానికి టీడీపీతో భరోసా
- 'ఆంధ్రజ్యోతి'తో కడప పార్లమెంటు టీడీపీ అభ్యర్థి చదిపిరాళ్ల భూపేష్‌రెడ్డి

(కడప-ఆంధ్రజ్యోతి): "వైఎస్ కుటుంబం కడప జిల్లా ప్రజలను కట్టుబానిసల్లా చూస్తోంది. మేం ఏమీ చేయకపోయినా మాకు ఓట్లు వేస్తారని అనుకుంటుంది. 30 ఏళ్లుగా వైఎస్ కుటుంబ సభ్యులను పార్లమెంటుకు పంపిస్తే కడప జిల్లాకు ఒరగబెట్టిందేమీ లేదు" అని కడప పార్లమెంటు టీడీపీ అభ్యర్థి చదిపిరాళ్ల భూపేష్‌రెడ్డి అన్నారు. ఆంధ్రజ్యోతికి ఇచ్చిన ప్రత్యేక ఇంటర్వ్యూలో ఆయన జిల్లాలోని పలు విషయాలపై తన అభిప్రాయాలను వెల్లడించారు.

ప్ర: కడప పార్లమెంటుకు తొలిసారిగా పోటీ చేస్తున్నారు. వైఎస్ కుటుంబాన్నే ఇక్కడ జనం ఆదరిస్తున్నారు. మరి మీ గెలుపుపై ధీమా ఏంటి?

జ: కడప పార్లమెంటు నుంచి గత 30 ఏళ్లుగా వైఎస్ కుటుంబ సభ్యులనే జిల్లా వాసులు గెలిపిస్తున్నారు. వారు చేసిన అభివృద్ధేమి లేదు. జనాల్లో మార్పు రావాలి. కేంద్రంలో ప్రధాని మోదీ, రాష్ట్రంలో చంద్రబాబు రాబోతున్నారు. డబుల్ ఇంజను సర్కారు ఉంటే.. జిల్లాను బాగా అభివృద్ధి చేసుకోవచ్చు. 30 ఏళ్లుగా వైఎస్ కుటుంబాన్ని చూశారు. నాకు ఒక్క అవకాశం ఇవ్వండి. జిల్లా కేంద్రమైన కడపను స్మార్ట్‌సిటీగా మారుస్తా. కేంద్ర ప్రభుత్వం స్మార్ట్‌సిటీలకు నిధులు ఇస్తుంది. ఆ నిధులతో కడపలో తాగునీటి సమస్య పరిష్కరించడంతో పాటు అన్ని వసతులు కల్పిస్తా. అవినాష్‌రెడ్డి పదేళ్లుగా ఎంపీగా ఉన్నారు. ఆయన వల్ల జిల్లాకు జరిగిందేమీ లేదు. టీడీపీ హయాంలో స్టీలు ఫ్యాక్టరీ నిర్మాణానికి శ్రీకారం చుడితే జగన్ సీఎం అయిన తరువాత రెండుసార్లు శంకుస్థాపన చేశారు తప్ప అది ముందుకు పోలేదు. విభజన చట్టంలోని హామీల కోసం ఏనాడు అవినాష్ ఢిల్లీలో పోరాడలేదు. వైఎస్ కుటుంబం నుంచి ఉన్నత పదవులు పొందుతున్నారే తప్ప సాధించిందేమీ లేదు. దివంగత రాజశేఖర్‌రెడ్డి ప్రారంభించిన ప్రాజెక్టులనే నిలిపివేశారు. కడప-బెంగుళూరు రైలు మార్గం వైఎస్ కల. ఆయన హయాంలో ప్రాజెక్టులు మొదలుపెడితే తరువాత వచ్చిన ప్రభుత్వాలు కొనసాగించాయి. అయితే జగన్ ప్రభుత్వం కీలకమైన ఈ మార్గాన్ని వదిలేసింది. మేం గెలిపిస్తే ఈ మార్గాన్ని ముందుకు తీసుకెళతాం.

ప్ర: కడప పార్లమెంటు అభివృద్ధికి మీ వద్ద ఎలాంటి ప్రణాళికలు ఉన్నాయి..?

జ: కడప జిల్లాలో పరిశ్రమల ఏర్పాటుకు అనువైన అవకాశాలున్నాయి. అపార వనరులు ఉన్నాయి. జగన్ ప్రభుత్వం దాన్ని నిర్లక్ష్యం చేసింది. కొప్పర్తిలో పరిశ్రమలు ఏర్పాటు చేస్తాం. అలాగే వెనకబడిన జమ్మలమడుగు, బద్వేలు, ప్రొద్దుటూరులో ఉద్యోగావకాశాల కోసం పరిశీలన చేస్తాం. ముఖ్యంగా వ్యాపారాలకు ప్రొద్దుటూరు సెకండ్ బాంబే. ప్రస్తుతం వ్యాపారులు బిక్కుబిక్కుమంటూ వ్యాపారాలు నిర్వహిస్తున్నారు. అక్కడ ప్రశాంత వాతావరణం కల్పిస్తాం.

ప్ర: ముస్లింలకు ఎలాంటి భరోసా ఇస్తారు?

జ: టీడీపీ హయాంలోనే ముస్లింల అభివృద్ధి, సంక్షేమం జరిగింది. వాజ్‌పేయి, మోదీ హయాంలో టీడీపీ రెండుసార్లు పొత్తులు పెట్టుకుంది. అప్పుడు ముస్లింల ప్రయోజనాలకు ఎలాంటి భంగం కలగలేదు. 2014-19లో ఎన్‌డీఏతో భాగస్వామిగా ఉన్నాం. ఆ సమయంలోనే కడపలో రూ.25 కోట్లు వెచ్చించి హజ్‌హౌస్ నిర్మాణం చేపట్టడం జరిగింది. ఇమాం, మౌజన్లకు గౌరవేతనం, మసీదుల మరమ్మతులకు నిధులు ఇచ్చాం. రంజాన్ తోఫా అందించాం. పెళ్లి కానుక ఇచ్చాం. స్వయం ఉపాధికి రుణాలు ఇచ్చాం. విదేశీ విద్య ఇలా అన్నింట్లోనూ సంక్షేమం కల్పించాం. ముస్లింల 4 శాతం రిజర్వేషన్లను కాపాడుతామని చంద్రబాబు హామీ ఇచ్చారన్నారు.

ప్ర: కడప అంతా కబ్జాలమయంగా మారింది.. మీరు ఎలా అరికడతారు..?

జ: వైసీపీ పాలనలో జిల్లాలో విచ్చలవిడిగా భూకబ్జాలు జరిగాయి. టీడీపీ అధికారంలోకి వచ్చాక అన్యాక్రాంతమైన ప్రభుత్వ భూములను స్వాధీనం చేసుకుంటాం. ప్రమాదకరంగా మారిన ల్యాండ్ టైటలింగ్ యాక్టు రద్దుచేస్తాం.

ప్ర: ప్రచారంలో స్పందన ఎలా ఉంది...?

జ: ఏ నియోజకవర్గానికి వెళ్లినా ప్రజల నుంచి అపూర్వ స్పందన వస్తోంది. జగన్ పాలనపై జనం విసిగిపోయారు. చంద్రబాబు ప్రవేశపెట్టిన సూపర్‌సిక్స్ పథకాలు జనాల్లోకి బాగా వెళ్లిపోయాయి. వైసీపీ మేనిఫెస్టో బాగా లేదు. టీడీపీ మేనిఫెస్టో అద్భుతంగా ఉంది. రైతులకు ఏడాదికి రూ.20వేలు, తల్లికి వందనం ద్వారా ఇంట్లో ఎంత మంది ఉంటే.. అంత మంది పిల్లలకు ఏడాదికి రూ.15వేలు, మహిళలకు సంవత్సరానికి మూడు ఉచిత గ్యాస్‌సిలిండర్లు, ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణం. నిరుద్యోగులకు 20 లక్షల ఉద్యోగాల భర్తీ, ఉద్యోగాలు వచ్చేవరకు రూ.3 వేలు భృతి.. ఇవన్నీ జనాల్లోకి బాగా వెళ్లాయి. ఇక కడప అభివృద్ధి జరగాలంటే నన్ను పార్లమెంటుకు పంపిస్తే మార్పు తీసుకు వస్తా.



ప్రజలకు రాహుల్ గాంధీ, షర్మిల అభివాదం

కాంగ్రెస్‌లో
నయాజోష్

- రాహుల్‌గాంధీ రాకతో శ్రేణుల్లో ఉత్తేజం
- షర్మిలను చెల్లితో పోల్చిన రాహుల్‌గాంధీ
- వైఎస్ అభిమానుల్లో ఆనందం
- షర్మిల రాకతో కాంగ్రెస్‌కు పునరుజ్జీవం



బహిరంగ సభలో మాట్లాడుతున్న రాహుల్ గాంధీ

(కడప - ఆంధ్రజ్యోతి): జిల్లాలో నిన్నటిదాకా కాంగ్రెస్ పరిధి గత వైభవంగా ఉండేది. పదేళ్లకు ముందు జిల్లాలో కాంగ్రెస్ చాలా పటిష్ఠంగా ఉండేది. అయితే రాష్ట్ర విభజన అనంతరం జగన్ సొంత పార్టీతో కుదేలైంది. అయితే అలాంటి పార్టీకి మళ్లీ రాజన్న బిడ్డ షర్మిలతో మళ్లీ జవసత్వాలు నింపుకుంటుంది. పీసీసీ చీఫ్ బాధ్యతలతో కడప పార్లమెంటు నుంచి పోటీ చేస్తున్న సంగతి తెలిసిందే. ఇప్పటికే పార్లమెంటు పరిధిలో రెండు పర్యాయాలు విస్తృతంగా ఎన్నికల ప్రచారం చేశారు. దీంతో స్తబ్ధుగా ఉన్న కాంగ్రెస్‌కు జవసత్వాలు వచ్చాయి. ఎన్నికల సమయం దగ్గర పడే సరికి జోష్ క్రియేట్ అయింది. ఇక షర్మిలాకు మద్దతుగా డాక్టర్ సునీత, సౌభాగ్యమ్మలు ప్రచారం చేశారు. దీంతో వైఎస్ వివేకా అభిమానులు, కాంగ్రెస్ షర్మిల వైపు చూశారు. ఎన్నికల ప్రచారం చివరి రోజు శనివారం కాంగ్రెస్ అధినేత రాహుల్‌గాంధీ కడపలో నిర్వహించే బహిరంగసభలో హాజరై షర్మిలా నా చెల్లి అంటూ సంబోధించారు. రాజశేఖర్‌రెడ్డి పాదయాత్ర స్ఫూర్తితో నేను భారత జోడోయాత్రకు శ్రీకారం చుట్టానని, కాంగ్రెస్, వైఎస్ వేర్వేరు కాదు, కాంగ్రెస్సే వైఎస్ వైఎస్‌కే.. కాంగ్రెస్ అంటూ మాట్లాడారు. కాంగ్రెస్ పార్టీ వైఎస్‌కు ఎంత ప్రాధాన్యతనిస్తుందో చెప్పుకొచ్చారు. సభ సక్సెస్ కావడంతో కాంగ్రెస్‌లో నయాజోష్ కనిపిస్తోంది.

జిల్లాలో షర్మిల దాదాపు 18 రోజుల పాటు పర్యటించింది. అయితే ఆ ప్రచారంలో ఆమె హావభావాలు, మాట తీరు అన్నీ వైఎస్‌ఆర్‌ను గుర్తుకు తెస్తాయి. ఇలా షర్మిల జనాలకు బాగా దగ్గరైంది. ఇక రాహుల్‌గాంధి మాట్లాడుతూ దేశంలో నేను ఏ పార్లమెంటులో ఎక్కడా అడగలేదు. నేను కడపలో అడుగుతున్నా షర్మిలను ఢిల్లీకి పంపిస్తామని మీరంతా వాగ్దానం చేయాలంటూ విజ్ఞప్తి చేశారు. అప్పుడు కార్యకర్తల నుంచి మంచి స్పందన వచ్చింది. ఇక సీపీఐ జాతీయ కార్యదర్శి నారాయణ మాట్లాడుతూ కడప పార్లమెంటు నుంచి ఇంత మంది ఎంపీలుగా గెలిచినా ఒక్కరూ కేంద్ర మంత్రి కాలేదు. షర్మిలను గెలిపిస్తే కేంద్రంలో మంత్రి అవుతుంది. కడప ఎన్నికలు కొడితే కుంభస్థలాన్ని కొట్టాలనుకున్నట్లు షర్మిల కడపలో గెలిచి కుంభస్థలం లాంటి ఎంపీ సీటును గెలిపించాలన్నారు. మీరు వేసే ఓటు కేంద్రంలో మాయలఫక్కీరు, రాష్ట్రంలో జగన్ పోవాలి. రాహుల్ ప్రధాని కావాలన్నారు. ల్యాండ్ టైటిల్‌యాక్టు చాలా ప్రమాదకరమన్నారు. భూమి శాశ్వతమని ముఖ్యమంత్రి శాశ్వతం కాదన్నారు. జగన్ ఇచ్చిన ప్రస్తుత పాస్‌బుక్కుల ద్వారా బ్యాంకు రుణాలు రిజిస్ట్రేషన్ సదుపాయాలు లేవన్నారు. షర్మిల గెలిపించాలంటూ కోరారు.

బహిరంగసభకు కర్ణాటక ఉప ముఖ్యమంత్రి డీకే శివకుమార్‌తో పాటు అగ్రనేతలు వచ్చారు. సభ సక్సెస్ కావడంతో కాంగ్రెస్‌లో మంచి జోష్ నింపింది. రాహుల్‌గాంధీ మాట్లాడినప్పుడల్లా పీఎం పీఎం అంటూ నినాదాలు చేయడం కాంగ్రెస్‌లో ఊపునిచ్చింది. జనాల్లో షర్మిలపై సానుకూల వాతావరణం కనిపిస్తుండడంతో కాంగ్రెస్ ఉబ్బితబ్బిబవుతుంది. ముఖ్యంగా సీఎం జగన్ షర్మిలకు అన్యాయం చేశారనే భావన అటు రాజశేఖర్‌రెడ్డి, వివేకానందరెడ్డి అభిమానులతో పాటు జిల్లా జనాల్లో ఉంది. జగన్ మాటలకు షర్మిల కన్నీరుపెట్టుకోవడం మహిళలను కలచివేసింది. రక్తం పంచుకుపుట్టిన సొంత అన్న షర్మిలాను పట్టించుకోకపోవడం చూసి వైసీపీ నేతలే విమర్శిస్తున్నట్లు చెబుతన్నారు. సొంత అన్ననే షర్మిలాను ఇబ్బంది పెడుతుంటే కాంగ్రెస్ అధినేత రాహుల్‌గాంధీ షర్మిల నా చెల్లి అంటూ సంబోధించడం అటు కాంగ్రెస్‌నే కాదు వైసీపీ శ్రేణులు కూడా బాగా కనెక్ట్ అయినట్లు చెబుతారు. మొత్తానికి అయితే షర్మిలా నేతృత్వంలో జిల్లా కాంగ్రెస్‌లో మంచి ఊపునిచ్చిందని చెబుతున్నారు.

బహిరంగ సభకు హాజరైన జనం



షిరిడీసాయి ఎలక్ట్రికల్స్‌లో
ఎన్నికల అధికారుల సోదాలు

కడప (క్రైం), మే 11: కడప నగరం ఇండస్ట్రియల్ ఎస్టేట్‌లో షిరిడీసాయి ఎలక్ట్రికల్ లిమిటెడ్ కంపెనీలో శనివారం కడప పార్లమెంటు ఎన్నికల వ్యయ పరిశీలకులు, జిల్లా ఫ్లయింగ్ స్క్వాడ్ బృందాలు సోదాలు నిర్వహించారు. సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో షిరిడీసాయి ఎలక్ట్రికల్స్‌లో డబ్బులు పెద్ద ఎత్తున డంప్ చేశారని వచ్చిన సమాచారం మేరకు ఎన్నికల అధికారులు ఉదయం నుంచి తనిఖీలు చేపట్టారు. గతంలో కూడా ఇక్కడ ఐటీ సోదాలు నిర్వహించారు. ఎన్నికల అధికారులతో పాటు ఐటీ అధికారులు సైతం పాల్గొన్నట్లు తెలుస్తుంది. పెద్దఎత్తున సెబ్ సిబ్బంది షిరిడీ సాయి గేట్ బయట ఎవరినీ లోపలికి అనుమతించకుండా గట్టి కాపలా ఉంచారు. ప్రస్తుతం ఎన్నికల అధికారులు సోదాలు నిర్వహించడంపై సర్వత్రా చర్చనీయంశంగా మారింది. దాదాపు ఉదయం నుంచి సాయంత్రం వరకు షిరిడీసాయి ఎలిక్ట్రికల్స్ కంపెనీలో అణువణువునా అధికారులు పరిశీలించినట్లు తెలుస్తుంది. ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు సోదాలు నిర్వహించినట్లు అధికారులు చెప్పుకొస్తున్నారు.



షిరిడీసాయి ఎలక్ట్రికల్స్ కంపెనీ గేటు బయట చర్చిస్తున్న ఎన్నికల అధికారులు

ఓట్లేసి గెలిపించండి.. అభివృద్ధి చేసి చూపిస్తా


టీడీపీ ప్రచారంలో జనసేన నాయకుడు తుంగా రమణయ్య


బ్యాలెట్ నమూనాను వివరిస్తూ ఓటు అభ్యర్థిస్తున్న గోవర్ధన్‌రెడ్డి


ఎన్నికల ప్రచారంలో టీడీపీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు అమీర్‌బాబు


కడప నగరంలో ఎమ్మెల్యే అభ్యర్థి మాధవీరెడ్డి ప్రచారం

- అన్ని వర్గాల ప్రజలకు న్యాయం చేస్తా
- కడపలో అరాచకాలను అంతమొందిస్తా
- టీడీపీ కడప ఎమ్మెల్యే అభ్యర్థి మాధవీరెడ్డి

కడప (ఎర్రముక్కపల్లె), మే 11 :ఒక్కసారి ఆదరించండి.. కడప నియోజకవర్గాన్ని అభివృద్ధి చేసి చూపిస్తానని కడప టీడీపీ ఎమ్మెల్యే అభ్యర్థి ఆర్.మాధవీరెడ్డి తెలిపారు. కడపలో జరుగుతున్న ఈ అరాచకాలను అంతమొందిస్తానని స్పష్టం చేశారు. శనివారం కడప నగరం ద్వారకానగర్‌లో చివరి రోజు ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఇంటింటికీ వెళ్లి తనను గెలిపించాలని ప్రాధేయపడ్డారు. తనను గెలిపించాక కడపలో చేసే అభివృద్ధి సంక్షేమంపై ప్రజలకు వివరించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ రాష్ట్రంలో వైసీపీ అరాచక పాలన కొనసాగుతుందన్నారు. ఎక్కడచూసినా అన్యాయాలు, అక్రమాలు విచ్చలవిడిగా దోపిడీలు జరుగుతున్నాయన్నారు.దీనిని అంత మొందించాలంటే టీడీపీ ప్రభుత్వం రావాలన్నారు. ప్రజలందరూ సహకరించాలని కోరారు. టీడీపీ ప్రభుత్వం వచ్చిన వెంటనే ప్రతి గ్రామంలోనూ మండల జిల్లా కేంద్రాల్లోనూ రోడ్ల నిర్మాణం, సోషల్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ అభివృద్ధి చేస్తాఃమన్నారు, పోర్టులు, ఎయిర్‌పోర్టులు, రైల్వే ప్రాజెక్టులు త్వరితగతిన నిర్మించేందుక చర్యలు తీసుకుంటామన్నారు. పారిశ్రామికీకరణకు టీడీపీ ప్రభుత్వం పెద్దపీట వేస్తుందని జిల్లాలో నిరుద్యోగులకు ఉద్యోగ ఉపాధి అవకాశాలు కల్పించడం జరుగుతుందన్నారు. గత ఐదేళ్లుగా విధ్వంసానికి గురైన రాష్ట్రాన్ని పునః ప్రతిష్ఠించి భారీ స్థాయిలో దేశ విదేశీ పెట్టుబడులను ఆకర్షించి పరి శ్రమల ఏర్పాటు ద్వారా రాష్ట్ర ఆదాయాన్ని పెంచేందుకు టీడీపీ కృషి చేస్తుఉదన్నారు. కొత్త ఇండస్ట్రియల్ పాలసీ కింద పూర్తిస్థాయిలో ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ మిషన్ లెర్నింగ్ వంటి ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం వినియోగంద్వారా తగు ప్రోత్సాహకం కల్పిస్తున్నట్లు తెలిపారు. రాష్ట్రంలోని వివిధ ప్రాంతాల్లో వైల్డ్ లైఫ్ అడ్వంచర్, హెరిటేజ్, ఏకో తదితర టూరిజం సర్క్యూలట్లు ర్పాటు చేసి ఉపాధి కల్పనకు ప్రోత్సహిస్తామన్నారు. వ్యవసాయ ఉత్పత్తి ఆధారిత పరిశ్రమ స్థాపనకు పెద్దఎత్తున ప్రోత్సాహకాలు ఇచ్చి రైతుల ఆదాయం పెంచడంతో పాటు ఉపాధి కల్పన కు సహకరిస్తామన్నారు. హిందూ దేవాలయాలు, సత్రాల ఆస్తుల పరిరక్షణకు హిందూ ఎండోమెంటు బోర్డు ఏర్పాటు చేసి ప్రైవేటు దేవాల యాల్లో పనిచేసే అర్చకులకు మినిమం వేతనం ఉండేలా చర్యలు చేడతామన్నారు. వార్షికాదాయం 50వేలకుపైన ఉన్నఆలయాల్లో పని చేస్తున్న అర్చకులకు కనీస వేతనం రూ.15వేలకు పెంచుతున్నట్లు తెలిపారు. 50వేల కన్నా తక్కువ ఉన్న ఆలయాల్లో ప నిచేస్తున్న అర్చకలకు దూప దీప నైవేద్యం కింద ఇచ్చే మొత్తానికి నెలకు 5వేల నుంచి 10వేలకు పెంచుతున్నట్లు తెలిపారు. వైదిక ఆగమన శాస్త్రసంబంధ విషయాల్లో ఆయా ఆలయాలకు పూర్తి స్వాతంత్ర్య ప్రతిపత్తి కల్పించడం జరుగుతుందన్నారు. తిరుపతి, ఒంటిమిట్ట వంటి పుణ్యక్షేత్రాల పవిత్రతకు మూలాధారాలైన వెయ్యి కాళ్ల మండపం వంటి చారిత్రక కట్టడాలను పునరుద్ధరిస్తామని తెలిపారు. పురోహితులను వంట బ్రహ్మణులను కుల వృత్తిగా గుర్తిస్తమన్నారు. బ్రహ్మణకార్పోరేషన్, బ్రాహ్మణ కోఆపరేటివ్ క్రెడిట్ సొసైటీని బలోపేతం చేస్తామన్నారు. తిరుపతతో సహ అన్ని దేవలాయల్లో పూజాఖతో పాటు ఒక బ్రాహ్మణుడికి ట్రస్టుబోర్డు సభ్యులుగా అఅపాయంట్ః చేసే బాధ్యత టీడీపీతీసుకుంటుందన్నారు. బబ్రాహ్మణులు అపర కర్మ చేసుకోవడానికి ప్రతి నియోజకరవర్గంలో భవనం కట్టించి ఇస్తామన్నారు. వేద విద్య అభ్యసించిన నిరుద్యోగులకు యువగళం కింద ఉవేలు నిరుద్యోగుల భృతి కల్పిస్తామన్నారు. అలాగే రాయలసీమ అభివృద్దే లక్ష్యంగా టలీడీపీ సాగుతుదన్నారు. తాగునీరు, సాగునరు, విద్య వైద్య సదుపాయాలు ఏర్పాటుకు ప్రాధాన్యత కల్పిస్తామని హార్టికల్చర్‌హబ్‌గా విత్తనాల రాజధానిగా రాయలసీమను తీర్చిదిద్దుతామన్నారు. టీడీపీ వచ్చిన వంఎటనే కర్నూలులోహైకోర్టు బెంచ్ఏర్పాటు చేస్తామఃన్నారు. రేషన్ పంపిణీ విధానం సమీక్షించి పౌరసరషరాల వ్యవస్థను పటిష్టం చేస్తావన్నారు. పీరీయిెంబర్స్‌మెంటు సంబంధించి ఎయిడెడ్ కాలేజీలు ప్రైవేటు పీజీ విదాయర్థులకు పునరుద్దరస్తావన్నారు. కళాశాలలకే రుసుం చెల్లించి సర్టిఫికెట్లు విద్యార్థులకు చిక్కులు లేకుడా చేస్తామన్నారు. రాష్ట్రంలో ఉచతి ఇస్కవిధానం అమలు చేస్తామని ఇసుక సామాన్యులకు అందుబాటులో ఉండే విధంగా సమగ్రమైన ఇసకవిధానం తెస్తామన్నారు. కేజీ నుండి పీజీ సెలబస్‌ను రివ్యూ చేస్తామన్నారు. రాష్ట్రంలో స్కూళ్ల మూతబడడానికి కారణమైన 117ను రద్దు చేపి మూత పడినపాఠశాలల పునఃప్రారంభం చేస్తామని తెలిపారు. కార్యక్రమంలోటల డీపీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి గోవర్థఃనరెడ్డి, ఎమ్మెల్యే అభ్యర్థి మాధవీరెడ్డి కుమార్తె టీడీపీ నాయకులు కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

కడప అభివృద్ధి కూటమి లక్ష్యం: తుంగా రమణయ్య

కడప అభివృద్ధి ఎన్‌డీఏ కూటమి లక్ష్యమని జనసేన నాయకులు తుంగా రమణయ్య తెలిపారు. శనివారం కడప నగరం శ్రీరాముల బజారులో జనసేన, టీడీపీ,బీజేపీ కూటమి అభ్యర్థి మాధవీరెడ్డిని గెలిపించాలని ఎన్నికల ప్రచారం చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఐదుసంవత్సరాల్లో రాష్ట్రం అన్నివిధాలుగా నష్టపోయిందని, రాష్ట్రం అభివృద్ధి చెందాలంటే కూటమి అభ్యర్థితోనే సాధ్యమన్నారు. కడప ఎమ్మెల్యేగా పోటీ చేస్తున్న మాధవీరెడ్డిని గెలిపించాలని కోరారు. గెలిచిన వెంటనే నగరాన్ని అన్నివిధాలుగా అభివృద్ధి చేస్తామని చెప్పారు. జనసేన ఎన్నికల కోఆర్డినేటరు రంజిత్, సాయి, గజ్జల, సాయి స్వరూప్‌సిద్దార్థ, మధు కిరణ్, కోలామల్లి, ప్రసాద్, మహేశ్, సుమన్ పాల్గొన్నారు.

టీడీపీని గెలిపించాలని ఎన్ఆర్‌ఐలు విస్తృత ప్రచారం

టీడీపీని గెలిపించాలని ఎన్ఆర్ఐ టీడీపీ కువైత్ ఉపాధ్యక్షుడు షేక్ రహ్మతుల్లా ఆధ్వర్యంలో క్రిష్ణసర్కిల్ నుండి గౌస్‌నగర్ వరకు కరపత్రాలు పంచుతూ విస్తృత ప్రచారం చేశారు. రాష్ట్రంలోటీడీపీ అభ్యర్థులను గెలిపించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎన్ఆర్ఐ నాయకులు ముష్తాక్‌ఖాన్, ఆలీ, సయ్యద్ ఆలీ, టీఎన్ఎస్ఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మాసాపేట శివ కొమ్మలపాటి సుబరాయుడు, ప్రణవతి, అనిల్, విశ్వనాథ్, ఆనంద్‌రావు, ఇర్ఫాన్ పాల్గొన్నారు.

టీడీపీకి బుడగజంగాల మద్దతు

టీడీపీకి బుడగజంగాలు తమ సంపూర్ణ మద్దతు ప్రకటిస్తున్నట్లు బేడ బుడ్గజంగం జిల్లా నాయకులు ధూపం రాజ్ తెలిపారు. శనివారం కడప నగరం బుడ్గజంగం కాలనీలో ఇంటింటి ప్రచారం చేశారు. టీడీపీకి ఓటు వేసి గెలిపించాలాన్నరు. టీడీపీ ప్రభుత్వంలోనే బుడ్గజంగాలకు న్యాయం జరుగుతుందన్నారు. వైసీపీ ప్రభుత్వంలో నాలుగేళ్లు తాముండి కూడా తమ విద్యార్థుల చదువు కోసం ఎస్సీ సర్టిఫికెట్లు తెచ్చుకోలేని పరిస్థితి ఏర్పడిందన్నారు. వైసీపీ చేతకాని ప్రభుత్వమని తెలిపారు. బుడ్గజంగాలమంతా టీడీపీకి తమ సంపూర్ణ మద్దతు ప్రకటిస్తున్నామని ప్రతి ఒక్కరూ సైకిలు గుర్తుకు ఓట్లు వేసి గెలిపించాలన్నారు. కార్యక్రమంలో బ్రహ్మయ్య, బాలు, మనోహర్, రాజా, గణేశ్, సురేష్, బుడ్గజంగం కాలనీ పెద్దలు పాల్గొన్నారు.


ఓటును అర్థిస్తున్న ఎమ్మెల్యే అభ్యర్థి మాధవీరెడ్డి

ఎన్నికల ప్రచారంలో అమీర్‌బాబు

కడపనగరం 27వ డివిజన్ గౌసనగర్‌లో టీడీపీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు అమీర్‌బాబు ఆధ్వర్యంలో ఎన్నికల ప్రచారం చేశారు. ఇంటింటికీ వెళ్లి కరపత్రాలు అందించారు. అనంతరం మాట్లాడుతూ టీడీపీని అత్యధిక మెజార్టీతోగెలిపించాలని కోరారు. సూపర్‌సిక్స్ పథకాల గురించి వివరించారు. కార్యక్రమంలో ముస్తాక్, రహ్మతుల్లా, ఆలీ, మాసా కోదండరామ్, లింగాల శివశంకర్‌రెడ్డి, నాసర్ ఆలీ, జయకుమార్, మాసాపేట శివతో పాటు పలువురు పాల్గొన్నారు.

పెత్తందారు జగన్ - పేదవాడు బీటెక్ రవి

- ప్రజా సేవ చేయడానికి వచ్చా... ఫ్యాక్షన్ వైపు లాగొద్దు
- ఓటమి భయంతోనే రూ.రెండు వేలు పంపిణీ
- నాశిరకం మద్యంతో వేల మంది మృత్యువాత
- దొంగ ఓట్లు వేయడానికి వస్తే తీవ్ర పరిణామాలు: బీటెక్ రవి

పులివెందుల టౌన్, మే 11: సీఎం జగన్‌మోహన్‌రెడ్డి ఈ ఎన్నికలను పెత్తందారులకు మరియు పేదవారికి మధ్య జరుగుతున్న యుద్ధమని పేర్కొన్నారని ప్రజలంతా పేదవారి వైపు నిలవాలి అన్నారని, పులివెందులలో పేదవాడు బీటెక్ రవి, పెత్తందారుడు జగన్‌మోహన్‌రెడ్డి అని, కావున ప్రజలందరు నావైపే నిలవాలని అసెంబ్లీ అభ్యర్థి బీటెక్ రవి కోరారు. శనివారం స్థానిక టీడీపీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ పులివెందులలో అభివృద్ధి చేశామని చెప్పుకొంటున్న వైసీపీ నాయకులు ఓటమి భయంతో ఉన్నారన్నారు. ఎమ్మెల్యేలుగా, ముఖ్యమంత్రిగా, ఎంపీలుగా చేసినవాళ్లు ఈరోజు ఓటర్లకు భయపడి ఓటుకు రెండు వేల రూపాయలు పంచే పరిస్థితికి దిగజారారంటే వాళ్ల ఓటమిని వారే అంగీకరించినట్లే కదా అన్నారు. ప్రశ్నించారు.


మాట్లాడుతున్న బీటెక్ రవి

డబ్బులు ఇవ్వలేదని ఎక్కడైన ప్రమాణం చేస్తారా అని అన్నారు. ఓటుకు రూ.2వేలు పంచుకునే దీనస్థితికి వచ్చారంటే నైతికంగా మేము విజయం సాధించనట్లేనన్నారు. మీ కుటుంబానికి మంచి జరిగితే నాకు ఓటు వేయండి అని జగన్ అంటున్నారన్నారు. నేను కూడా సూటిగా ప్రశ్నిస్తున్నాను. కరెంటు బిల్లు పెరగడం మంచి జరిగినట్లా, రైతులకు డ్రిప్ పరికరాలు పంపిణీ చేయకపోవడం మంచి జరిగినట్లా, ఇన్‌పుట్ సబ్సిడీలు, బీమాలు రాకుండా చేయడం మంచి జరిగినట్లా, మద్యం ధర లు పెంచి నాశిరకం మద్యాన్ని పంపిణీ చేయడం వలన వేల మంది మరణానికి కారణమైనందుకు మంచి జరిగినట్లా, కరెంటు బిల్లులు పెంచడం, చెత్త పన్నులు విధించడం మంచి జరిగినట్లా అని ప్రశ్నించారు. దొంగ ఓట్లు వేయడం, బూత్ క్యాప్చర్ గాని చేస్తే సహించమని మా ఏజెంట్లకు ఏ చిన్న అవమానం జరిగినా వారితో ఘర్షణ పడినా ఒప్పుకొనేది లేదని ఆయన హెచ్చరించారు. తాను కూడా ఫ్యాక్షన్ కుటుంబం నుంచే వచ్చానని, కావున చావడానికైన చంపడానికైనా సిద్ధంగా ఉన్నానని హెచ్చరించారు. ఎవరైన దొంగ ఓట్లను వేయడానికి వస్తే పోలీసులకు పట్టిస్తామని తెలిపారు. అలాగే పోలీసులు, ఎన్నికల అధికారులు ప్రజలకు సేచ్ఛాయుత వాతావరణంలో ఓట్లను వేసుకోవడానికి తగిన ఏర్పాట్లు చేయాలని ఈ సందర్భంగా కోరారు.

మాఫియా ప్రభుత్వానికి త్వరలో చెక్


మోరగుడి వైసీపీ కార్యకర్తలను కండువా వేసి తెలుగుదేశం పార్టీలోకి ఆహ్వానిస్తున్న భూపేష్‌రెడ్డి


ముద్దనూరు మండలంలోని ఆరవేటిపల్లెకు చెందిన వైసీపీ నేతలను టీడీపీలో చేర్చుకుంటున్న భూపేష్‌రెడ్డి

- 30 ఏళ్ల తరువాత కడప పార్లమెంటు నుంచి టీడీపీ గెలుస్తుంది
- మీ అందరికీ అండగా ఉంటా
- టీడీపీ కడప పార్లమెంటు అభ్యర్థి చదిపిరాళ్ల భూపేష్‌రెడ్డి

(కడప -ఆంధ్రజ్యోతి): 30 ఏళ్ల తరువాత కడప పార్లమెంటు నుంచి టీడీపీ అభ్యర్థిగా నేను గెలుస్తున్నాను. నన్ను నమ్ముకుని జమ్మలమడుగు, ఇతర ప్రాంతాల నుంచి వచ్చినవారికి నేను అండగా ఉంటాను. మీకు ఏ సమస్య వచ్చినా నేను స్పందిస్తానని కడప టీడీపీ అభ్యర్థి చదిపిరాళ్ల భూపేష్‌రెడ్డి హామీ ఇచ్చారు. శనివారం జమ్మలమడుగు, ముద్దనూరు మండలాల నుంచి పెద్దఎత్తున వైసీపీ కార్యకర్తలు టీడీపీలో చేరారు. ఈ సందర్భంగా భూపేష్‌రెడ్డి మాట్లాడుతూ జగన్ పాలనలో అన్ని వర్గాలకు అన్యాయం జరిగింది. జనమంతా జగన్ ప్రభుత్వానికి వ్యతిరేకంగా కసిగా ఉన్నారు. ఎంపీ అవినాష్ ఏమీ చేయలేదు. అందుకే జనం నన్ను గెలిపించేందుకు సిద్ధమయ్యారు. కడప పార్లమెంటు ఏర్పడిన తరువాత ఒక్కసారి మాత్రమే టీడీపీ గెలిచింది. ఈ సారి నేను గెలిచి చరిత్ర సృష్టిస్తున్నాను. కష్టకాలంలో నా వెంట ఉన్న వారందరికీ ఆదుకుంటాను అంటూ భరోసా ఇచ్చారు. తొలిసారిగా నేను కడప ఎంపీగా పోటీ చేస్తున్నా. అయితే నేను టీడీపీ కేడరు అక్కున చేర్చుకుని ఘనస్వాగతం పలికింది ఇదే విధంగా పనిచేయాలని సూచించారు.

చెన్నూరులో టీడీపీ విస్తృత ప్రచారం

చెన్నూరు, మే 11 : టీడీపీ నాయకులు శనివారం మండలంలో గ్రామ గ్రామాన విస్తృత ప్రచారం చేపట్టారు. సాయంత్రం 6 గంటలకే ప్రచార కార్యక్రమాలు ముగియనున్న నేపథ్యంలో చెన్నూరులో మండల కన్వీనరు కె.విజయభాస్కర్‌రెడ్డి ఆధ్వర్యంలో కొక్కిరాయపల్లెలో ఎస్సీ సెల్ జిల్లా నేత చెన్నూరు రాంప్రసాద్, ముండ్లపల్లెలో అల్లాడు రాజశేఖర్‌రెడ్డి, రామనపల్లెలో రామన శ్రీలక్ష్మీపుత్రా వేణుగోపాల్‌రెడ్డి, ఓబులంపల్లెలో ముండ్ల శ్రీనివాసులరెడ్డి, ముక్తియార్, ఉప్పరపల్లెలో జిల్లా గ్రంథాలయ మాజీ ఛైర్మన్ రామకోటిరెడ్డి, గాజులపల్లె రామచంద్రారెడ్డి ఆధ్వర్యంలో, బలసింగాయపల్లె పంచాయతీలో లేవాకరు శివారెడ్డి, ప్రతాప్‌రెడ్డి ప్రచారం చేశారు.

'మైనార్టీల రక్షణ కవచం మాధవీరెడ్డి'

కడప (మారుతీనగర్), మే 11: మైనార్టీల రక్షణ కవచం టీడీపీ ఎమ్మెల్యే అభ్యర్థి మాధవీరెడ్డి అని ఆ పార్టీ నగర మైనార్టీ విభాగ మాజీ అధ్యక్షుడు ఇమ్రాన్ పేర్కొన్నారు. శనివారం కడపలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. నగరాన్ని సింగపూర్ సిటీగా అభివృద్ధి చేస్తామని గొప్పలు చెప్పిన వైసీపీ నాయకులు గత 10 సంవత్సరాల కాలంగా కడపను పుంగనూరు కంటే అధ్వానంగా మార్చారన్నారు. మాధవీరెడ్డికి ఓట్లు వేసి కడపలో సరికొత్త చరిత్రకు నాంది పలకాలన్నారు.

వైసీపీ పాలనలో మైనార్టీలకు మోసం

కడప (ఎర్రముక్కపల్లె), మే 11 : వైసీపీ పాలనలో మైనార్టీలకు మోసం జరిగిందని టీడీపీ రాష్ట్ర మైనార్టీ నాయకులు క్రిసెంట్ జిలానీబాషా తెలిపారు. శనివారం కడప నగరం ద్వారకానగర్ ఎమ్మెల్యే కార్యాలయంలో ఆయన విలేకరులతో మాట్లాడుతూ సీఏఏ, ఎన్ఆర్‌సీ చట్టాలపై పార్లమెంటులో వైసీపీ ఎంపీలు ఆమోదించారని, ఇప్పుడు ప్రజాక్షేత్రంలో వైసీపీ అధినేత జగన్ వాటికి వ్యతిరేకమంటూ నమ్మబలకడం దుర్మార్గమని పేర్కొన్నారు. ఇది ముస్లిం మైనార్టీలకు మోసం చేయడం కాదా అని ప్రశ్నించారు.

'జగన్ మాటలు నమ్మి మోసపోవద్దు'

వేంపల్లె, మే 11: జగన్‌మాటలు నమ్మి ముస్లిం మైనార్టీలు మోసపోవద్దని టీడీపీ ఫైనాన్స్ కార్పొరేషన్ మాజీ డైరెక్టర్ మహమ్మద్ షబ్బీర్ అన్నారు. శనివారం వేంపల్లెలో ఆయన విలేకరులతో మాట్లాడుతూ ముస్లిం మైనార్టీల పక్షపాతి చంద్రబాబునాయుడు అన్నారు. 2019 నుంచి 2024 వరకు వైసీపీ పాలనలో ముస్లిం మైనార్టీలకు చాలా అన్యాయం జరిగిందని చెప్పారు. 2014 నుంచి 2019 వరకు సాగిన టీడీపీ పాలనలో రంజాన్, సంక్రాంతి తోఫాలను అందించడం జరిగిందన్నారు.

రాజకీయ రంగంలో ప్రకాశిస్తున్న మన్సూర్ అలీఖాన్

- పేదల సేవే పరమావధి..
- టీడీపీ అభివృద్ధికి తోడ్పడతా
- తండ్రి స్ఫూర్తితో సమాజ సేవ


శ్రీనివాసరెడ్డి ఆధ్వర్యంలో చంద్రబాబు సమక్షంలో టీడీపీలో చేరిన మన్సూర్ అలీఖాన్


కడప టీడీపీ ఎమ్మెల్యే అభ్యర్థి మాధవీరెడ్డికి మద్దతుగా ప్రచారం చేస్తున్న మన్సూర్ అలీఖాన్

కడప (ఎర్రముక్కపల్లె), మే 11:విద్యాసాధన విద్యాసంస్థల కరస్పాండెంట్ లయన్ పి.మన్సూర్ అలీఖాన్ కడప టీడీపీ ఎమ్మెల్యే అభ్యర్థి మాధవీరెడ్డి గెలుపు కోసం ముమ్మరంగా ప్రచారం చేస్తున్నారు. ఇటీవల ఆయన పొలిట్‌బ్యూరో సభ్యుడు శ్రీనివాసరెడ్డి ఆధ్వర్యంలో చంద్రబాబునాయుడు సమక్షంలో టీడీపీలో చేరారు. ఈ నేపథ్యంలో టీడీపీ అభ్యర్థికి మద్దతుగా ఆయన చేస్తున్న ప్రచారంతో పార్టీ అధిష్ఠానం ఆయనను టీడీపీ కడప నగర ఉపాధ్యక్షుడిగా నియమించింది. దీంతో ఆయన మరింత ఉత్సాహంతో పార్టీ కోసం అహర్నిశలు పనిచేస్తున్నారు. కాగా గత పది సంవత్సరాలుగా లయన్ పి.మన్సూర్ అలీఖాన్ విద్యాసాధన విద్యాసంస్థల కరస్పాండెంట్‌గా అనేక సేవలు అందిస్తూ కడప జిల్లా ప్రజలకు సుపరిచితులయ్యారు. మన్సూర్ అలీఖాన్ ఎన్నో సామాజిక కార్యక్రమాలు అనేక బ్లడ్ క్యాంపులు, కరోనా సమయంలో దాదాపు పదివేల కుటుంబాలకు వివిధ రకాల కూరగాయలు, సరుకులు పంపిణీ చేసి కడప, కదిరి పట్టణాలలో మంచిపేరు సంపాదించుకున్నారు. కరోనా కల్లోలంలో ఎంతోమంది ప్రాణాలు కోల్పోగా వారి అంత్యక్రియలు చేయడంలో సొంత బిడ్డలే దగ్గరకు రాలేకపోయారు. అటువంటి స్థితిలో కరోనా బారినపడి చనిపోయిన వారిని తన మిత్రులను కూడగట్టుకుని దహన సంస్కారాలు చేశారు. అదే సమయంలో రోగులకు ఆక్సిజన్ సిలిండర్‌ల కొరత ఉండగా సొంతంగా సిలిండర్లు కొని పంపిణీ చేసి ఎంతోమందిని ప్రాణాపాయ స్థితి నుంచి కాపాడారు.

తనకున్న సొంత వనరులతో ఎన్నో మసీదులకు, మతాలకతీతంగా పలు రకాల సేవలు అందించి ప్రజల మన్ననలు పొందారు. తన తండ్రి లయన్ పి.ఖాసీంఖాన్ స్థాపించిన చాంద్‌నీ మెమోరియల్ ఛారిటబుల్ ట్రస్ట్ ద్వారా ప్రతి శుక్రవారం నగరంలో పలు మసీదుల దగ్గర రొట్టెల పంపిణీ కార్యక్రమం నిర్వహిస్తున్నారు.

30 సంవత్సరాలుగా తన తండ్రి లయన్ పి.ఖాసీంఖాన్ కడప, అనంతపురం జిల్లాలలో పలు సేవా కార్యక్రమాలు నిర్వహించారు. ఆయన సేవలు గుర్తించిన మాజీ ముఖ్యమంత్రి డాక్టర్ వై.ఎస్.రాజశేఖర్‌రెడ్డి ఖాసీంఖాన్‌ను హిందూపూర్ పార్లమెంట్ ఎంపీగా పోటీ చేయించారు. నాలుగు లక్షల పదకొండు వేల తొమ్మిది వందల పద్దెనిమిది ఓట్లు సాధించినప్పటికీ అంతర్గత శత్రువుల కారణంగా కేవలం 12 వేల ఓట్లతో ఓడిపోయారు. తనకు రాష్ట్ర ప్రభుత్వంలో తగిన స్థానం కలిగిస్తానని వాగ్దానం చేసిన నెలకే డాక్టర్ వై.ఎస్.రాజశేఖర్‌రెడ్డి అకస్మాత్తుగా స్వర్గస్తులయ్యారు. కానీ పట్టు విడవక ఖాసీంఖాన్ 2009-2014 మధ్య హిందూపురం పార్లమెంట్ ఇన్‌ఛార్జ్‌గా మరువలేని సేవలను ప్రజలకు అందించారు. గత అసెంబ్లీ ఎన్నికలలో కూడా కాంగ్రెస్ పార్టీ అదేశానుసారం కదిరి ఎమ్మెల్యేగా పోటీ చేశారు. అంతకుమునుపు 2007లో కూడా పశ్చిమ రాయలసీమ నియోజకవర్గం నుంచి పోటీ చేశారు. రాజకీయంగా, ఆర్థికంగా దెబ్బతిన్నప్పటికి తిరిగి తన శక్తి సామర్థ్యాలతో ఆర్థికంగా తన స్థితిని మెరుగుపరుచుకున్నారు.

ప్రజలకు సేవ చేయడంలో వెనుకాడలేదు. ప్రస్తుతం లయన్ పి. మన్సూర్ అలీఖాన్ తన తండ్రి జీవితాన్ని ఆదర్శంగా తీసుకొని సమాజసేవ, రాజకీయ సేవ చేయాలనే ఉద్దేశ్యంతో తాను స్వయంగా నిర్ణయించుకుని కడప జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు శ్రీనివాస్‌రెడ్డితో ఉన్న పరిచయం వల్ల టీడీపీ అధినేత చంద్రబాబునాయుడు సమక్షంలో పార్టీలో చేరారు. కడప అసెంబ్లీ తెలుగుదేశం పార్టీ అభ్యర్థి శ్రీమతి మాధవిరెడ్డిని గెలిపించడానికి విశేషంగా కృషి చేస్తున్నారు. కడపలో ప్రజలందరితో కలుస్తూ కులమతాలకతీతంగా మాధవీరెడ్డికి ఓటువేసి గెలిపించాలని కోరుతున్నారు. ప్రస్తుతం ఉన్న పరిస్థితులనుబట్టి మాధవిరెడ్డి అఖండమైన మెజార్టీతో గెలుపు సాధిస్తారని ఆయన ధీమా వ్యక్తం చేశారు.

నిష్పక్షపాతంగా విధులు నిర్వర్తించాలి

- ఎస్పీ సిద్ధార్థ్ కౌశల్

పులివెందుల టౌన్, మే 11: నిష్పక్షపాతంగా విధులు నిర్వర్తించాలని ఎస్పీ సిద్దార్థ్ కౌశల్ అన్నారు. పులివెందుల అసెంబ్లీ నియోజకవర్గ పరిధిలో ఈనె 13న జరిగే సార్వత్రిక ఎన్నికల పోలింగ్ సందర్భంగా ఇతర రాష్ట్రాల నుంచి విచ్చేసిన పోలీసు బలగాలు కేంద్ర సాయుధ పోలీసు బలగాలు, జిల్లా పోలీసు అధికారులు, సిబ్బందికి స్థానిక సీఎస్ఐ గ్రౌండ్‌లో బందోబస్తు విదులపైన నిర్దేశం చేశారు. పోలీంగ్ కేంద్రాల వద్ద, రూట్ మొబైల్స్ వారు నిర్వహించాల్సిన బందోబస్తు బదులు, భద్రత గురించి సూచనలు చే శారు. ఎన్నికల విధుల్లో ఎటువంటి అలసత్వం వ ద్దని, నిష్పక్షపాతంగా విధులు నిర్వహించాలని, వంద మీటర్ల పరిధిలో ఓటర్లు మినహా ఎవరు ఉండకుండా చూడాలని ఆదేశించారు.

ప్రశాంతంగా, స్వేచ్ఛాయుత, పారదర్శక ఎన్నికల నిరణకు కృతనిశ్చయంతో పనిచేయాలన్నారు. ఏ సమస్య తలెత్తినా అధికారులకు సమాచారం అందించాలని ఈ సందర్భంగా కోరారు

వేముల: ప్రజలకు పోలీస్ శాఖ అండగా ఉంటుందని ప్రజలు స్వేచ్ఛగా తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని ఎస్పీ సిద్దార్థ కౌశల్ ప్రజలను కోరారు. మండలంలోని నల్లచెరువుపల్లె గ్రామాన్ని శనివారం సాయంత్రం సందర్శించిన ఎస్పీ గ్రామస్థులతో సమావేశమై ప్రజలు స్వేచ్ఛగా ఓటు హక్కును వినియోగించుకు నేందుపోలీస్ శాఖ అండగా ఉంటుందన్నారు.

వీరపునాయునిపల్లె: వచ్చే ఎన్నికల్లో ప్రజలు తమ ఓటు హక్కును స్వేచ్ఛగా వినియోగించుకోవాలని ఎస్పీ సిద్దార్థ కౌశల్ అన్నారు. శనివారం సార్వత్రిక ఎన్నికల్లో భాగంగా మండలంలోని ఉరుటూరులో పోలింగ్ కేంద్రాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా ఉరుటూరు గ్రామస్థులతో మమేకమయ్యారు. ప్రజలు ఎలాంటి ప్రలోభాలకు భయానికిలోను కాకుండా తమ ఓటును చేర్చగా వినియోగించుకోవాలన్నారు.

వేంపల్లె :ఎన్నికలకు విఘాతం కల్పిస్తే కఠిన చర్యలు తప్పవని ఎస్పీ సిద్దార్థ్ కౌశల్ అన్నారు. ఎన్నికల్లో సమస్యాత్మక గ్రామమైన అలవలపాడు గ్రామంలో ఇరువర్గాలకు ఎస్పీ కౌన్సిలింగ్ ఇచ్చారు. ఎన్నికలు ప్రశాంత వాతావరణంలో జరిగేలా మసులుకోవాలని సూచించారు. ఎన్నికలకు ఎలాంటి ఇబ్బందులు కలిగించిన తీవ్ర పరిణామాలు ఉంటాయని హెచ్చరించారు.

గెలిపించండి.. అభివృద్ధి చేసి చూపిస్తా

- సర్వరాయ సాగర్, జీఎస్ఎస్ఎస్ నుంచి ప్రతి ఎకరాకు సాగునీరు
- ప్రజల తీర్పే శిరోధార్యం
- కమలాపురం ఎమ్మెల్యే అభ్యర్థి పుత్తా చైతన్యరెడ్డి



కడప నగరం పుత్తా ఎస్టేట్‌లో విలేకర్లతో మాట్లాడుతున్న పుత్తా చైతన్యరెడ్డి

కడప(ఎర్రముక్కపల్లె), మే 11: గెలిపించండి, కమలాపురం నియోజకవర్గాన్ని అభివృద్ధి చేసి చూపిస్తానని టీడీపీ ఎమ్మెల్యే అభ్యర్థి పుత్తా చైతన్యరెడ్డి అన్నారు. సర్వరాయసాగర్, జీఎన్ఎస్ఎస్ నుంచి ప్రతి ఎకరాకు సాగునీరందించే చర్యలు చేపడతామని స్పష్టం చేశారు. రేపు జరగబోవు ఎన్నికల్లో ప్రజలు ఆలోచించి ఓటు వేయాలని, వారి తీర్పే శిరోధార్యమన్నారు. శనివారం కడప నగరం బిల్టప్ సర్కిల్, పుత్తా ఎస్టేట్‌లో ఆయన విలేకరులతో మాట్లాడుతూ అరాచక పాలన ఎప్పుడు అంతమొందుతుందా అని ప్రజలు ఎదురు చూస్తున్నార న్నారు. ఎవరికీ భయపడొద్దు, ప్రతిఒక్కరూ తమ ఓటు సద్వినియోగం చేసుకోవాలని పిలుపునిచ్చారు. తనను కమలాపురం ఎమ్మెల్యేగా గెలిపిస్తే నియోజకవర్గ అభివృద్ధే లక్ష్యంగా పనిచేస్తానన్నారు. ప్రధానంగా సర్వరాయసాగర్, జీఎన్ఎస్ఎస్‌కు సంబంధించి పనులు పూర్తి చేసి ప్రతి ఎకరాకు, ప్రతి ఇంటికీ కూడా సాగు, తాగునీరు ఇస్తామని తెలిపారు. అలాగే కొప్పర్తి టౌన్‌షిప్‌లో ఇండస్ట్రియల్ తెచ్చి నిరుద్యోగ యువతకు ఉపాధి అవకాశాలు కల్పిస్తామన్నారు. కమలాపురం అభివృద్ధే లక్ష్యంగా కార్యాచరణ రూపొందించామని గెలిచాక తప్పకుండా అమలు చేస్తామన్నారు. అర్హత లేకున్నా కమలాపురాన్ని నగర పంచాయతీ చేసి వైసీపీ ప్రభుత్వం అభివృద్ధి మరిచారన్నారు. కనీస వసతులు లేక ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. తాను ఎమ్మెల్యే అయ్యాక కమలాపురాన్ని పంచాయతీ చేస్తానని, అవసరమైనప్పుడే నగర పంచాయతీగా తీర్చిదిద్దుతామన్నారు. కమలాపురంలో ప్రధాన సమస్యగా ఉన్న రైల్వే పై ఓవర్ బ్రిడ్జి పూర్తి చేస్తామన్నారు. వైసీపీ పాలనలో అదిగో ఇదిగో అన్నారే తప్ప ఇంతవరకు పనులు ప్రారంభించిన దాఖలాలు లేవన్నారు. అలాగే హజ్‌హౌస్‌కు సంబంధించి టీడీపీ హయాంలో పూర్తిగా నిధులు విడుదల చేసి 75 శాతం పూర్తి చేసినప్పటికీ ఆ తరువాత వచ్చిన వైసీపీ ప్రభుత్వం ఆ 25 శాతం పూర్తి చేయకుండా హజ్‌హౌస్‌ను ఒక బూత్‌బంగ్లాగా తయారు చేశారన్నారు. తాను అధికారంలోకి వచ్చిన వెంటనే హజ్‌హౌస్ పూర్తి చేసి ముస్లిం మైనార్టీలకు అందుబాటులోకి తెస్తామన్నారు. అలాగే చెన్నూరులో భూగర్భ డ్రైనేజీ వ్యవస్థ ఏర్పాటు చేస్తామన్నారు. ఒక అబద్ధాన్ని పదిసార్లు చెప్పి నిజం చేసే ప్రభుత్వం వైసీపీ అన్నారు. ఇప్పుడు ప్రజలకు వైసీపీ పాలనపై పూర్తి అవగాహన కల్గిందని ఇప్పుడు వైసీపీ కట్టుకథలను ఎవరూ విశ్వసించరని అన్నారు. జరగబోవు ఎన్నికల్లో టటీడీపీ తప్పకుండా అధికారం సాధిస్తుందని తాను కూడా ఎమ్మెల్యేగా అత్యధిక మెజార్టీతో విజయం సాధిస్తామన్నారు. నేనులోకల్, వైసీపీ అభ్యర్థి నాన్ లోకల్, ప్రజలే దీనిని ఆలోచన చేయాలన్నారు. తాను మాట మీద నిలబడే వ్యక్తినని, తనను ప్రజలు ఒక్కసారి ఆశీర్వదించాలని కోరారు.

వల్లూరు: మండల పరిధిలోని అంబవరం గ్రామంలో శనివారం టీడీపీ ఉపాధ్యక్షుడు పుత్తా నరసింహారెడ్డి ఆధ్వర్యంలో అంబవరం గ్రామంలో నల్లమాచు క్రిష్ణారెడ్డి ఆయనతో పాటు 50 కుటుంబాలు వైసీపీని వీడి టీడీపీలోకి చేరారు. ఈ సందర్భంగా టీడీపీలో చేరిన వారికి పుత్తా పార్టీ కండువా కప్పిపార్టీలోకి ఆహ్వానించారు. అనంతరం వారు మాట్లాడుతూ నరసింహారెడ్డి నాయకత్వంలో మాకు నమ్మకం ఉందని అభివృద్ధి సంక్షేమంతో పాటు తమ పరిధిలోని కొప్పర్తి పారిశ్రామికవాడ అభివృద్ధి చెందాలంటే అది టీడీపీతోనే సాధ్యమన్నారు. సూపర్‌సిక్స్ పథకాలకు ఆకర్షితులమై పుత్తా సమక్షంలో పార్టీలో చేరుతున్నామన్నారు. వారితో పుత్తా మాట్లాడుతూ పార్టీ ఎల్లవేళలా వారికి ఉండగా ఉంటుందన్నారు. టీడీపీ ప్రభుత్వం రాగానే వారికి అవసరమైన పథకాలను అందజేస్తానని భరోసా కల్పించారు. అలాగే జయశంకర్, మౌనీశ్వర్‌రెడ్డి, శిల్ప అనే ముగ్గురు వలంటీర్లు కూడా పుత్తా సమక్షంలో టీడీపీలో చేరారు. ఈ కార్యక్రమంలో స్థానిక టీడీపీ నేతలు పాల్గొన్నారు.

దుగ్గాయపల్లెలో ఆత్మీయ సమావేశం

మండల పరిధిలోని దుగ్గాయపల్లె గ్రామంలో శనివారం టీడీపీ అభ్యర్థి పుత్తా క్రిష్ణచైతన్యరెడ్డితో పాటు ఆయన సతీమణి చైతన్యరెడ్డితో పాటు సరశమ్మ కలిసి మహిళలతో ఆత్మీయ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో క్రిష్ణచైతన్యరెడ్డి మాట్లాడుతూ దుగ్గాయపల్లె గ్రామంతో తమకు సత్సంబంధాలు ఉన్నాయని, ఇక్కడ చేనేత కార్మికులతో పాటు రైతులకు కూడా ఎంతో అభిమానం ఉందన్నారు. దుగ్గాయపల్లెలో ఏ కార్యక్రమం జరిగినా పుత్తా హాజరవుతారన్నారు. మహిళా సాధికారత కోసం టీడీపీ సంక్షేమ పథకాలను అందిస్తోందన్నారు. ఆర్థికంగా నిలదొక్కుకునేందుకు తమ నాయకుడు చంద్రబాబు ఎన్నో సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టారన్నారు. ముఖ్యంగా చేనేత కార్మికులకు గతంలో సబ్సిడీలను కూడా టీడీపీ ప్రభుత్వం రాగానే మళ్లీ అందిస్తామన్నారు. మహిళలకు అవసరమయ్యే ఏ పని అయినా తాము ముందుండి నడిపిస్తామన్నారు. ప్రభుత్వం ఏర్పాటు కాగానే మహిళలకు ఉచిత బస్సు ప్రయాణంతో పాటు వివిధ పథకాలు అందిస్తామన్నారు. అనంతరం ఆయన తల్లి, సతీమణి మాట్లాడుతూ ఈ ఎన్నికల్లో మహిళలు ముందుండి నడిపించాలన్నారు. ఇంటివద్ద కుటుంబ సభ్యులకు తెలిపి టీడీపీ వస్తేనే సంక్షేమం అని చెప్పి ఓట్లేసి, వేయించి చైతన్యరెడ్డిని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో చైతన్యరెడ్డి సోదరి దివ్యశ్రీ, పుత్తా సోదరి యశోదమ్మ, స్థానిక నేతలు పాల్గొన్నారు.



అంబవరం గ్రామంలో టీడీపీలో చేరిన వారితో పుత్తా నరసింహారెడ్డి



వల్లూరులో మహిళా ఆత్మీయ సమావేశంలో మాట్లాడుతున్న పుత్తా చైతన్యరెడ్డి

కన్న కొడుకును కడతేర్చిన తండ్రి

- వేంపల్లె జగనన్న కాలనీలో దారుణం
- కేసు నమోదు చేసి తండ్రిని అరెస్టు చేసిన పోలీసులు







తండ్రి చేతిలో మృతిచెందిన బాలుడు, మృతదేహం వద్ద దీనంగా ఉన్న తల్లి, (ఇన్‌సెట్లో) పోలీసుల అదుపులో నిందితుడు సురేష్

వేంపల్లె, మే 11: ముక్కుపచ్చలారని చిన్నారిని కన్న తండ్రే కర్కోటకుడిలా మారి కడతేర్చాడు. తండ్రి భుజాలపై ఆడుకోవాల్సిన అభం శుభం తెలియని ఆ చిన్నారిని సైకో తండ్రి చేతులారా పొట్టనపెట్టుకున్నాడు. ఒకటిన్నర సంవత్సరాల కుమారుడు శ్రీనివాసులు హతమయ్యాడు. వేంపల్లె రాజీవ్ నగర్ కాలనీ సమీపంలో నూతనంగా నిర్మించిన జగనన్న కాలనీలో శనివారం ఈ దారుణ ఘటన జరిగింది. సీఐ చాంద్‌బాష, బంధువులు, స్థానికులు వివరాల మేరకు... సురేష్ బేల్దారి పని, చీనీ కాయల లోడు కూలి పనులకు వెళ్లేవాడు. రాయచోటి రెడ్డివారిపల్లెకు చెందిన పుట్టు మూగ సంధ్యతో నాలుగేళ్ల క్రితం అతనికి వివాహమైంది. వీరికి ఏడాదిన్నర సంవత్సరం ఉన్న బాలుడు ఉన్నాడు. రాజీవ్‌నగర్ కాలనీ సమీపంలో నూతనంగా నిర్మించిన జగనన్న కాలనీలో నివాసముంటున్నాడు. మద్యానికి బానిసైన సురేష్ తరచూ భార్యతో, తల్లి దండ్రులతో గొడవపడేవాడు. ఒక్కోమారు సైకోలా వ్యవహరించేవాడు. శనివారం మద్యం మత్తులో కొడుకు శ్రీనివాసులు గొంతు నులిమి చంపేశాడు. బాలుడిని గమనించిన నాయనమ్మ కేకలు వేస్తూ స్థానికులను పిలిచి ప్రభుత్వ వైద్యశాలకు తరలించారు. అప్పటికే మృతిచెందినట్లు వైద్యులు తెలపడంతో ఆమె తల్లడిల్లింది. బాలుడి మృతితో తల్లి సంధ్య అర్థంకాని పరిస్థితుల్లో అయోమయ చూపులతో దీనంగా కనిపించింది. బంధువులు కన్నీరు మున్నీరుగా విలపించగా... చిన్నారిని పొట్టన పెట్టుకున్న తండ్రిని పోలీసులు అదుపులోకి తీసుకొని అరెస్టు చేశారు. కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు సీఐ తెలిపారు.

ఎన్నికల నిర్వహణకు చర్యలు చేపట్టాం: కలెక్టర్

కురబలకోట, మే 11: జిల్లాలో ప్రశాంతంగా ఎన్నికల నిర్వహణకు కట్టుదిట్టమైన చర్యలు చేపట్టినట్లు కలెక్టర్ అభిషిక్త్ కిశోర్ పేర్కొన్నారు. శనివారం మండలంలోని అంగళ్లు సమీపంలోని మిట్స్ ఇంజనీరింగ్ కళాశాలలో స్ట్రాంగ్ రూములను కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్ట్రాంగ్ రూముల వద్ద భద్రతను పకడ్బందీగా ఉంచడంతో పాటుగా ఎటువంటి లోటుపాట్లు ఉండకుండా జాగ్రత్తలు తీసుకోవాలన్నారు.

ప్రొద్దుటూరులో అసుర పాలనకు అంతం పలకండి

- ఓటర్లకు విజ్ఞప్తి చేసిన టీడీపీ ఎమ్మెల్యే అభ్యర్థి నంద్యాల వరదరాజులరెడ్డి



మాట్లాడుతున్న టీడీపీ ఎమ్మెల్యే అభ్యర్థి వరదరాజులరెడ్డి

ప్రొద్దుటూరు, మే 11: రాష్ట్రంతో పాటు ప్రొద్దుటూరులో అసుర పాలనకు అంతం పలకాలని టీడీపీ ఎమ్మెల్యే అభ్యర్థి నంద్యాల వరదరాజులరెడ్డి పేర్కొన్నారు. శనివారం టీడీపీ కార్యాలయంలో ఆయన మాట్లాడుతూ ప్రొద్దుటూరులో టీడీపీ అభ్యర్థిగా తనను గెలిపిస్తే రాచమల్లు ఆయన కుటుంబం సాగించిన భూదందాలు అక్రమాలపై రిటైర్డ్ జడ్జితో న్యాయ విచారణ జరిపించి బాధితులకు న్యాయం చేసేందుకు కృషి చేస్తానన్నారు. దోషులను ప్రజా కోర్టులో నిలబెడతానని, ఆర్థిక నేరగాడైన రాచమల్లు ఆటలు కట్టిస్తానన్నారు. ప్రొద్దుటూరులో లంచగొండితనాన్ని అరికట్టే ప్రయత్నం చేస్తానని తెలిపారు. ప్రభుత్వ కార్యాలయాల్లో అవినీతి రహితంగా, పారదర్శకంగా సేవలు అందించేందుకు కృషి చేస్తానన్నారు. జగన్‌కు ఒక్కసారి అధికారం ఇచ్చినందుకే రాష్ట్రాన్ని అధోగతి పాలు చేశారని, జిల్లాలో స్టీలు ప్యాక్టరీకి రెండు సార్లు శంకుస్థాపనలు చేశారని ఎద్దేవా చేశారు. కానీ ఒక్క ఇటుక రాయి పేర్చలేదన్నారు. అన్నమయ్య ప్రాజెక్టు కొట్టుకు పోయి ఎందరో మరణాలకు కారణమైతే నేటికీ ఆ డ్యామ్‌ను తిరిగి నిర్మించలేదన్నారు. గత ప్రభుత్వంలో ఇసుక ఉచితంగా అందిస్తే నేడు జగన్ ప్రభుత్వంలో ఇసుకను వ్యాపారంగా మార్చి వైసీపీ నేతలకు ప్రధాన ఆదాయ వనరుగా మార్చారన్నారు. ల్యాండ్ టైటిలింగ్ చట్టం చాలా దుర్మార్గమైనదని, తమ ఆస్తులు అమ్ముకోవాలన్నా తహసీల్దారు అనుమతులు కావాలని తెలిపారు. ఈ దేశంలో ఎక్కడా అమలు చేయని చట్టం రాష్ట్రంలో జగన్ అమలు చేస్తున్నారని ఆరోపించారు. ఇప్పటికే రైతుల పాసుబుక్కులపై జగన్ బొమ్మలు వేయడంపై రాష్ట్రంలో తీవ్రమైన అభ్యంతరం వ్యక్తమైందన్నారు. అందుకే రాచరిక జగన్, రాచమల్లు పాలనను అంతం చేయడానికి ప్రతి ఓటరు విజ్ఞతతో తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని సూచించారు. సమావేశంలో కౌన్సిలర్ మురళీధర్‌రెడ్డి, చల్లారాజ గోపాల్ యాదవ్, ధనిరెడ్డి శ్రీధర్‌రెడ్డి పాల్గొన్నారు.

ఓటు హక్కు స్వేచ్ఛగా వినియోగించుకోవాలి



కోగటంలో ప్రజలతో మాట్లాడుతున్న ఎస్పీ

కమలాపురం రూరల్, మే 11: ప్రజలు ఎలాంటి ప్రలోభాలు, భయానికి లోను కాకుండా తమ ఓటు హక్కును స్వేచ్ఛగా వినియోగించుకోవాలని ఎస్పీ సిద్ధార్థ కౌశల్ పిలుపునిచ్చారు. శనివారం కమలాపురం అసెంబ్లీ నియోజకవర్గ పరిధిలో క్రిటికల్ గ్రామాలుగా గుర్తించిన మాచిరెడ్డిపల్లె, దేవరాజుపల్లె, కంచనగారిపల్లె, కోగటం, ఉరుటూరు గ్రామాలను ఎస్పీ సందర్శించి పరిశీలించారు. ఈ సందర్భంగా గ్రామస్తులతో మాట్లాడారు. ప్రజలు స్వేచ్ఛగా ఓటు వేసేందుకు జిల్లా పోలీసుశాఖ అన్ని ఏర్పాట్లను చేస్తుందని, ఎవరి ప్రలోభాలు, బెదిరింపులకు భయపడవద్దని పోలీసు శాఖ అండగా ఉంటుందని భరోసా కల్పించారు. పోలింగ్ జరిగే సమయంలో ఎవరైనా ఘర్షణలకు దిగడం కానీ పోలింగ్ బూత్‌లలో అల్లరి చేయడం కానీ చేస్తే పరిణామాలు తీవ్రంగా ఉంటాయన్నారు. కొంతమంది కావాలనే అల్లర్లు సృష్టిస్తారని, ఎవరైనా ప్రలోభాలు, బెదిరింపులకు గురిచేస్తే పోలీసులకు సమాచారం ఇవ్వాలని సూచించారు. ఈ కార్యక్రమంలో వల్లూరు ఎస్ఐ వెంకటరమణ, కమలాపురం ఎస్ఐ రుషికేశవరెడ్డి, వీఎన్‌పల్లె ఎస్ఐ వెంకటరెడ్డి, సిబ్బంది ఉన్నారు.

కూటమిలో ఐక్యతారాగం

బహుళ నాయకత్వంతో వైసీపీ సతమతం ● రెండు దశాబ్దాల డీసీ ఆధిపత్యానికి గండి

● రెండో వర్గం కూడగట్టుకున్న సమన్వయకర్త విశ్వనాథరెడ్డి



బీజేపీ, టీడీపీ, జనసేన నేతలతో ప్రచారం చేస్తున్న ఎమ్మెల్యే అభ్యర్థి బొజ్జా రోశన్న



బొజ్జా రోశన్న
బీజేపీ ఎమ్మెల్యే అభ్యర్థి



డాక్టర్ సుధ
వైసీపీ ఎమ్మెల్యే అభ్యర్థి

బద్వేలు రూరల్, మే 11: బద్వేలు నియోజకవర్గంలో కూటమి బీజేపీ అభ్యర్థి బొజ్జా రోశన్న నియోజకవర్గ వ్యాప్తంగా ప్రచారాన్ని హోరెత్తిస్తుండగా బహుళ నాయకత్వంతో వైసీపీ కేడరు సతమతం అవుతోంది. బొజ్జా రోశన్నకు మద్దతుగా మాజీ ఎమ్మెల్యే విజయమ్మ, ఆమె తనయుడు రితీష్ కుమార్‌రెడ్డి, మరో వైపు బీజేపీ, జనసేన నేతలు, రోశన్న సతీమణి అరుణమ్మ, ఆయన కుమారుడు రోషన్ అన్ని మండలాల్లో ప్రచారాన్ని ముమ్మరం చేశారు. వైసీపీలో డీసీ గోవిందరెడ్డి 20 ఏళ్ల ఆధిపత్యానికి గండి కొడుతూ ఆయన బావమరిది నల్లేరు విశ్వనాథరెడ్డిని రెండో సమన్వయ కర్తగా నియమించడంతో బహుళ నాయకత్వం తలెత్తింది. దీంతో వైసీపీలో కేడరు సతమతమవుతోంది.

హోరెత్తుతున్న ప్రచారం

నియోజకవర్గంలో కాశినాయన, కలసపాడు, పోరుమామిళ్ల, బికోడూరు, బద్వేలు, గోపవరం, అట్లూరు మండలాల్లో అధికార, ప్రతిపక్ష పార్టీలు ప్రచారాన్ని హోరెత్తి స్తున్నాయి. అయితే వైసీపీ కంటే కూటమి బీజేపీ అభ్యర్థి బొజ్జా రోశన్న ప్రచారంలో దూసుకెళుతున్నారు. బహుళనాయకత్వం వలన కార్యకర్తలు ఎవరి వద్దకెళితే ఇబ్బందులు తప్పవో తెలుసుకోలేక అధికార పార్టీ ప్రచారం చేసేందుకు ప్రజల్లోకి వెళ్లలేక వెనకంజ వేయాల్సిన పరిస్థితి ఏర్పడుతోంది. వెళ్లిన చోట వ్యతిరేక గాలులు వీస్తున్నట్లు స్పష్టంగా అధికార పక్షానికి అర్థమవుతోంది.

డీసీ ఆధిపత్యానికి గండి

2004లో దివంగత నేత వైఎస్‌ఆర్ ఆశీస్సు లతో కాంగ్రెస్ టికెట్ దక్కించుకున్న డీసీ గోవిందరెడ్డి 20 ఏళ్లు ఏకచత్రాధిపత్యంగా నియోజకవర్గాన్ని ఏలాడు. నియోజకవర్గాన్ని 2009లో ఎస్సీగా మార్పు చెందినా 2009, 2014, 2019, 2021 ఉప ఎన్నికల్లో కూడా అప్పటి కాంగ్రెస్, తరువాత వైసీపీ అభ్యర్థులను గెలిపించుకోవడంలో కీలక పాత్ర వహించిన డీసీ గోవిందరెడ్డి 2024 ఎన్నికలు వచ్చేసరికి సొంత వర్గంలోనే తీవ్ర వ్యతిరేకత ఎదురైంది. వరుసగా బావమరిది అయిన నల్లేరు విశ్వనాథరెడ్డి అసమ్మతి బావుటా ఎగురవేయడంతో పార్టీ అధినాయకత్వం బుజ్జగించి స్వయాన సీఎం వైఎస్ జగన్‌నే నియోజకవర్గానికి రెండో సమన్వయకర్తగా నియమించారు. దీంతో రెండు దశాబ్దాల డీసీ ఆధిపత్యానికి గండి కొట్టినట్లైంది.

వర్గాన్ని కూడగట్టుకుంటున్న నల్లేరు

వరుసకు బావ అయిన ఎమ్మెల్సీ డీసీ గోవింద రెడ్డిపై అసమ్మతిబావుట ఎగురవేసి పార్టీ అధినాయకత్వంతో రెండో సమన్వయకర్తగా నియమించబడిన నల్లేరు విశ్వనాథరెడ్డి నియోజకవర్గంలో తనకంటూ సొంత వర్గాన్ని ఏర్పాటు చేసుకున్నారు. ఇప్పటికే నియోజకవర్గ వ్యాప్తంగా అన్ని మండలాల్లో వర్గాన్ని కూడగడుతుండడంతో వైసీపీ కేడరులో ఆందోళన మొదలైంది. కార్యకర్తలు ఎవరి వైపు మొగ్గాలో తెలియని కేడరు తలలు పట్టుక్కూర్చున్నారు. 20 ఏళ్లుగా డీసీ వర్గం కింద కొనసాగిన చాలా మంది నేతలు, కార్యకర్తలు కొంతమేర విశ్వనాథరెడ్డి వర్గంలో చేరగా మరికొందరు ఎటు వెళ్లాలో పాలుపోక నిలబడగా, కొందరు డీసీ వర్గంలోనే కొనసాగుతున్నారు. దీంతో నియోజకవర్గంలో వైసీపీ కేడరులో గజిబిజి పరిస్థితులు నెలకొన్నట్లు తెలుస్తోంది.

కూటమి అభ్యర్థి గెలుపు ఖాయం

టీడీపీ అభ్యర్థిగా ప్రచారాన్ని మొదలుపెట్టిన బొజ్జా రోశన్న కూటమిలో భాగంగా బద్వేలు అసెంబ్లీ స్థానాన్ని బీజేపీకి కేటాయించినా బీజే పీ అభ్యర్థిత్వాన్ని కూడా సాధించుకోవడంలో సఫలీకృతుడైన రోశన్న ఎన్నికల ప్రచారంలో దూసు కెళుతున్నారు. టీడీపీ అభ్యర్థిగా రెండు దఫాలుగా నియోజక వర్గంలో ప్రచారాన్ని ఇదివరకే ముగించుకుని బొజ్జ రోశన్న మూడో దఫా ఎన్నికల ప్రచారంలో ఉత్సాహంగా ముందుకు కదులుతున్నాడు. తన గెలుపుకు ఢోకా లేదన్నది బద్వేలు ప్రజల్లో ఇప్పటికే టాక్ నడుస్తోంది.

ఐక్యతరాగం

బద్వేలు అసెంబ్లీ స్థానాన్ని బీజే పీకి కేటాయిం చడంతో నియోజకవర్గ వ్యాప్తంగా టీడీపీ కేడరు నిరుత్సాహానికి గురైంది. అయితే రోశన్ననే బీజేపీ అధిష్టానం కూడా ఆయనను తమ పార్టీలో చేర్చుకుని ఆయనకే టికెట్ కేటా యించడంతో మళ్లీ కేడరులో ఉత్సాహం మొదలైంది. దీంతో టీడీపీ అగ్రనేతలు మొదలు అటు జనసేన, ఇటు బీజేపీ కేడరుతో సమన్వయంతో ముందుకు సాగుతూ ఐక్యతరాగంతో ప్రచారాన్ని హోరెత్తిస్తూ వైసీపీ కేడరును టీడీపీలో చేర్చుకోవడంలో సఫలీకృతులు కావడంతో కూటమి నాయకత్వం అంతా ఎన్నికల్లో ఉత్సాహంతో ఉరకలేస్తున్నారు. కూటమి నాయకత్వం అంతా ఐకమత్యంగా పనిచేస్తుండడంతో నియోజకవర్గంలో మూడు పార్టీల కేడరులో ఉత్సాహం నెలకొంది.

వైసీపీ కోటలకు బీటలు

● రసకందాయంలో రైల్వేకోడూరు రాజకీయం

● విజయ పథాన శ్రీధర్





రైల్వేకోడూరు, మే 11: సుమారు 20 ఏళ్లు అగ్రపథాన నిలిచి పెట్టని కోటై నిలిచిన కాంగ్రెస్, వైసీపీ కోటకు బీటలు బారాయి. 1983 నుంచి 1999 వరకు టీడీపీకి పట్టం కట్టిన ప్రజలు జగన్ సీఎంగా ఇచ్చిన హామీలను నెరవేర్చక పోవడంతో వైసీపీని ప్రజలు ఇంటికి పంపనున్నారు. ఫలితంగా రైల్వేకోడూరు రాజకీయం రసకందాయంగా నడుస్తోంది. నియోజకవర్గంలో కూటమి నేతలు పట్టబిగించడంతో విజయం వైపు జనసేన అభ్యర్థి అరవ శ్రీధర్ ఉన్నారు. సార్వత్రిక ఎన్నికల్లో వైసీపీపై ఉన్న వ్యతిరేకత, ఇసుక మాఫియా, భూదందాలు, దాడులు, ప్రజావ్యతిరేక పాలన, మద్యం తదితర కారణాలతో ప్రజల్లో మార్పు వచ్చింది. దీంతో కూటమి బలపరిచిన అభ్యర్థి అరవ శ్రీధర్‌కు ప్రజలు పూర్తి మద్దతు పలుకుతున్నారు. జనసేన గెలుపును టీడీపీ ఇన్‌చార్జ్ ముక్కా రూపానందరెడ్డి తన భుజస్కందాలపై వేసుకుని ముమ్మరంగా ప్రచారం చేశారు. టీడీపీ రాష్ట్ర కార్యనిర్వహణ కార్యదర్శి కస్తూరి విశ్వనాథనాయుడు, రాష్ట్ర సాంస్కృతిక విభాగం అధ్యక్షుడు పంతగాని నరసింహప్రసాద్, టీడీపీ, బీజేపీ, జనసేన మండల నేతలు, బూత్ కన్వీనర్లు, కార్యకర్తలు, ద్వితీయ శ్రేణి నేతలు ప్రచారాన్ని వేగవంతం చేసి శ్రీధర్ గెలుపు కోసం సైనికుల్లా పని చేస్తున్నారు. టీడీపీ, బీజేపీ, జనసేన నేతలు షణ్ముఖ వ్యూహంతో ముందుకు సాగుతున్నారు. అయితే ఉమ్మడి కడప, నెల్లూరు జిల్లాల మధ్య దూరాన్ని తగ్గించాలని 30 ఏళ్ల కిందట ప్రారంభించిన రైల్వేకోడూరు-వెంకటగిరి రోడ్డు నిర్మాణం చేపడతామని వైసీపీ ప్రకటనలు పేపర్లకే పరిమితమవడం, అప్ప జ్యూస్ కర్మాగారం ఇంత వరకూ ప్రారంభం కాకపోవడాన్ని ప్రచారాస్త్రంగా మార్చుకుని వైసీపీని ఓడించడానికి ఒక ప్రణాళిక బద్ధంగా అడుగులు వేశారు. రైల్వేకోడూరు, ఓబులవారిపల్లె, చిట్వేలి, పుల్లంపేట, పెనగలూరు మండలాల్లో వైసీపీ కోటల్లో పావులు కదిపి బీటలు పడేలా చేశారు. కీలక నేతలు, కార్యకర్తలను టీడీపీలోకి చేర్చుకోవడంలో కృతార్థులవగా, మరికొందరు స్వచ్ఛందంగా పార్టీలో చేరారు. కూటమి నేతలు, కార్యకర్తలు కలసి కట్టుగా పని చేయడంతో జనసేన అభ్యర్థి గెలుపు సులభతరమైంది. వైసీపీలో అంతర్గత విభేదాలు, ఐదేళ్లలో నేతలు, కార్యకర్తలను ఎమ్మెల్యే పట్టించుకోకపోవడం, ప్రభుత్వంపై ప్రజలు వ్యతిరేకంగా ఉండడం, ప్రజా విధానాలు సక్రమంగా లేకపోవడం, అభివృద్ధి కార్యక్రమాలు అమలులో విఫలం కావడం, అసెంబ్లీలో రైల్వేకోడూరు సమస్యలపై చర్చించక పోవడం, మండలాల్లో కొందరి నేతలను దగ్గరకు తీసుకోకపోవడంతో జనసేనకు లాభం చేకూరింది. వైసీపీలో నేతలు, కార్యకర్తల్లో తీవ్ర అసంతృప్తి నెలకొనడంతో జనసేన అభ్యర్థి గెలుపు అవకాశాలు ఎక్కువగా ఉన్నాయి. వైసీపీ తరపున పోటీ చేసిన కొరముట్ల శ్రీనివాసులు నాలుగు పర్యాయాలు గెలుపొందారు. అయితే జగన్ తీరుతో ఐదోసారి ఎమ్మెల్యేగా గెలుస్తారని విశ్వాసం కోల్పోయింది. ఇది కూటమికి కలసి వచ్చేలా మార్చుకుని టీడీపీ, బీజేపీ, జనసేన సమష్టిగా పని చేస్తున్నాయి. జనసేన భారీ మెజార్టీతో గెలుస్తుందని రాజకీయ మేధావులు అభిప్రాయపడుతున్నారు. కోడూరులో వైసీపీ వెంటిలేటర్‌పై ఉండడం కొసమెరుపు.



రైల్వేకోడూరు-వెంకటగిరి ప్రస్తుత రోడ్డు దుస్థితి

వివేకా హత్య.. ముంచుతుందా?

● అందరి చూపూ పులివెందుల వైపు!
● మూడోసారి బరిలో వైఎస్ జగన్
● టీడీపీ నుంచి బీటెక్ రవి
● ఎంపీ అవినాశ్‌రెడ్డికి వ్యతిరేకంగా షర్మిల, సునీత విస్తృత ప్రచారం
● భర్త తరపున తిరిగిన వైఎస్ భారతీరెడ్డి

(కడప, ఆంధ్రజ్యోతి): రాష్ట్రం యావత్తూ కడప వైపు చూస్తోంది. సీఎం జగన్మోహన్‌రెడ్డి చిన్నాన్న, మాజీ మంత్రి వైఎస్ వివేకా నందరెడ్డి హత్యోదంతం వరుసగా ఈ ఎన్నికల్లోనూ ప్రధాన ప్రచారాస్త్రం కావడమే దీనికి కారణం. పైగా వైఎస్ కుటుం బం తొలిసారి రెండుగా చీలిపోయింది. వైఎస్ జగన్ పులి వెందుల అసెంబ్లీ బరిలో నిలవగా.. ఆయన చెల్లెలు, పీసీసీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిలారెడ్డి కాంగ్రెస్ తరపున కడప లోక్‌సభ స్థానానికి పోటీచేస్తున్నారు. జగన్ మరో చిన్నాన్న భాస్కర్‌రెడ్డి, ఆయన కుమారుడు, ఎంపీ వైఎస్ అవినాశ్ రెడ్డి వివేకా హత్య కేసులో నిందితులుగా ఉన్న సంగతి తెలి సిందే. అవినాశ్‌కు జగన్ మళ్లీ కడప లోక్‌సభ టికెట్ ఇవ్వడం వల్లే తాను ఆయనపై పోటీకి దిగానని షర్మిల చెబుతున్నారు. ఆమె తరపున వివేకా కుమార్తె సునీత కూడా ప్రచారం చేస్తున్నారు. వివేకాను హత్యచేసిన వారిని పార్లమెంటుకు పంపొద్దని ఆమె, షర్మిల కొంగు బట్టి మరీ ప్రజ లను అడుగుతుండడం.. ఇది సెంటి మెంటుగా మారడంతో జగన్ ఇరకాటంలో పడ్డారు. ఆయన తరపున ఆయన భార్య వైఎస్ భారతీరెడ్డి ప్రచారం నిర్వహించారు. ఇక్కడ టీడీపీ తరపున మాజీ ఎమ్మెల్సీ మారెడ్డి రవీంద్రనాథరెడ్డి (బీటెక్ రవి), కాంగ్రెస్ అభ్యర్థిగా ఎం.ధ్రువకుమార్ రెడ్డి, వివేకా హత్య కేసులో అప్రూవర్‌గా మారిన డ్రైవరు దస్తగిరి కూడా ఎన్నికల బరిలో పోటీ చేస్తున్నారు.

వైఎస్ కుటుంబానికి కంచుకోట..

పులివెందుల వైఎస్ కుటుంబానికి కంచుకోట. 1978 నుంచి ఆ కుటుంబ సభ్యులే గెలుస్తూ వస్తున్నారు. వైఎస్ రాజశేఖర్‌రెడ్డి 1978లో తొలిసారి కాంగ్రెస్ తరపున ఇక్కడ విజయం సాధించారు. 1983, 85ల్లోనూ ఆయనే గెలిచారు. 1989లో కడప ఎంపీగా నెగ్గారు. ఆయన తమ్ముడు వివేకానంద రెడ్డి పులివెందుల ఎమ్మెల్యేగా గెలిచారు. మధ్యలో ఆయన రాజీనామా చేయడంతో 1991లో జరిగిన ఉప ఎన్నికలో వారి పెదనాన్న వైఎస్ పురుషోత్త మరెడ్డి బరిలోకి దిగి విజయం సాధించారు. 1994 లో వివేకానందరెడ్డి మరోసారి ఎమ్మెల్యేగా గెలిచారు. ఇక 1999, 2004, 2009ల్లో రాజశేఖర్‌రెడ్డి హ్యాట్రిక్ కొట్టారు. 2009 సెప్టెంబరులో హెలీకాప్టర్ ప్రమాదంలో ఆయన మరణం తర్వాత 2010లో జరిగిన ఉప ఎన్నికలో ఆయన భార్య వైఎస్ విజయలక్ష్మి ఏకగ్రీవంగా అసెం బ్లీకి ఎన్నికయ్యారు. 2011 ఉప ఎన్నికలో వైసీపీ తరఫున ఆమె, కాంగ్రె స్ నుంచి వివేకానందరెడ్డి పోటీ చేయగా.. విజయలక్ష్మి విజయం సాధించారు. 2014, 19ల్లో జగన్ గెలిచారు. మూడోసారీ బరిలో నిలిచారు. వివే కా హత్య, జగన్ ఒక్క చాన్స్ అని అడగడం 2019 ఎన్నికల్లో ప్రభావం చూపాయి. ఈ పర్యాయం వివేకా హత్య విషయం జగన్‌కు రివర్స్ అవుతుందనే ప్రచారం సాగుతోంది. రాజశేఖర్‌రెడ్డి ఉన్నప్పుడు ఆయన రాష్ట్ర రాజకీయాలు చూసుకుంటే.. వివేకా కడప జిల్లా రాజకీయాలు చూసేవారు. ఎప్పుడూ పులివెందులలో అందరికీ అందుబాటులో ఉండేవా రు. చిన్న పిల్లలు పిలిచినా పలికే మనస్తత్వం కలిగిన వివేకాను దారుణంగా హత్య చేశారు. 2019 ఎన్నికల్లో ఆయన అనుచరులంతా వైసీపీ గెలుపు కోసం పనిచేశారు. అనంతరం జరిగిన సీబీఐ దర్యాప్తులో ఈ హత్యలో అవినాశ్ కుటుంబం పాత్ర ఉన్నట్లు సీబీఐ నిర్ధారించడంతో వారంతా ఇప్పుడు సైలెంట్ అయిపోయారు. 2019లో వివేకా పెద బావమరిది నర్రెడ్డి శివప్రకాశ్‌రెడ్డి లింగాల, సింహాద్రిపురం మండలాలకు ఇన్‌చార్జిగా వ్యవహరించారు. రెండు మండలాల్లో వైసీపీకి భారీ మెజా రిటీ వచ్చింది. వివేకా వ్యక్తిగత జీవితంపై జగన్ దాడి చేయడంతో శివప్రకాశ్‌రెడ్డి ఈ ఎన్నికల్లో ఆయన వైసీపీకి దూరంగా ఉన్నారు. దరిమిలా ఆ రెండు మండలాల్లో వైసీపీ ఓట్లకు భారీగా గండి పడే అవకాశం ఉంది. నియోజకవర్గ వ్యాప్తంగా వివే కా అనుచరులు గుంభనంగా ఉండడం.. సునీత విస్తృతంగా పర్యటిస్తూ తన తండ్రి హత్యకు న్యాయం చేయాలని కోరుతుండడంతో జగన్ అండ్ కోకు బెంగ పట్టుకుంది. ఇంకో వైపు.. టీడీపీ అభ్యర్థి బీటెక్ రవి క్రమంగా నియోజకవర్గంలో పట్టు సాధిస్తున్నారు. 2011 ఉప ఎన్నికలో టీడీపీ అభ్యర్థిగా పోటీ చేసి ఓ డిపోయిన ఈయన న.. 2014లో జ రిగిన ఎమ్మెల్సీ ఎన్నికల్లో వివే కాపై విజయం సాధించడం సంచలనం రేపింది. వైఎస్ కుటుం బానికి అదే తొలి ఓటమి కావడం గమనార్హం.



వైఎస్ జగన్ మోహన్ రెడ్డి

జగన్ మోహన్‌రెడ్డి బలాలు

- వైఎస్ కుటుంబానికి ఎదురులేకపోవడం
- సీఎం హోదాలో నియోజకవర్గానికి భారీ ఎత్తున నిధుల కేటాయింపు.
- పార్టీ ముఖ్యులకు కాంట్రాక్టు పనులు..
- దాదాపు అన్ని వర్గాలూ తనవైపే ఉన్నారన్న ధీమా.
- ద్వితీయ శ్రేణి నేతల విస్తృత ప్రచారం.

బలహీనతలు..

- తల్లి, చెల్లిని మెడబట్టి బయటకు నెట్టారన్న ప్రచారం.
- వివేకా హత్య కేసులో నిందితులకు అండగా నిలవడం..
- అవినాశ్‌రెడ్డికి మళ్లీ ఎంపీ టికెట్ ఇవ్వడం..
- ఆయనపై షర్మిల పోటీకి దిగడం..
- విజయంపై ఢోకా లేకున్నా లోక్‌సభ స్థానానికి క్రాస్ ఓటింగ్ జరిగి.. షర్మిలకు ఓట్లు వేస్తారేమోనన్న ఆందోళన..

బీటెక్ రవి బలాలు

- టీడీపీ కేడర్ బలంగా ఉండడం..
- ఆరేడు నెలలు ముందుగానే నియోజకవర్గమంతా విస్తృత పర్యటన..
- పలువురు వైసీపీ ద్వితీయ శ్రేణులను టీడీపీకి తీసుకురావడంలో సఫలం.
- వివేకా హత్య కేసులో జగన్ తనపైనే ఆరోపణలు చేసినా అవి తప్పని సీబీఐ దర్యాప్తులో తేలడం..
- జగన్ ప్రభుత్వం పెట్టిన పలు తప్పుడు కేసులతో సానుభూతి.
- ఈ సారి జగన్‌కు షర్మిల సవాల్ విసురుతుండడం..
- వైసీపీ ఓట్లు చీలతాయన్న నమ్మకం.

బలహీనతలు..

- కేడర్‌లో అందరికీ అందుబాటులో లేకపోవడం...
- టీడీపీ ఎమ్మెల్సీ రామగోపాల్‌రెడ్డితో కలిసికట్టుగా ప్రచారం నిర్వహించకపోవడం.

ప్రజలకు జగన్ దూరం..

రాజశేఖర్‌రెడ్డి సీఎంగా ఉండగా పులివెందులలో ఎలాంటి ఆంక్షలు లేకుండా తిరుగుతూ జనంతో మమేకమయ్యే వారు. వివేకా ఎప్పుడూ జనంతోనే తిరిగేవారు. జగన్ మాత్రం రివర్స్. సీఎం అయ్యాక పులివెందులకు ఎప్పుడు వచ్చినా బారికేడ్లు, పరదాలు, అత్యంత భారీ బందోబస్తు మధ్య పర్యటన చేస్తుంటారు, ఎంపిక చేసుకున్న వారినే కలుస్తారు. ఇడుపులపాయ వెళ్లిపోవడం తప్ప జనంతో మమేకమవడం లేదు. పులివెందుల బాధ్యతలు మొత్తం వైఎస్ అవినాశ్‌రెడ్డికే అప్పగించడంతో ఏ సమస్య ఉన్నా జనం ఆయన వద్దకే వెళ్లాల్సిన పరిస్థితి. ఆయన ప్రజాదర్బార్ నిర్వహిస్తున్నా జనం సమస్యలు పరిష్కారం కావడం లేదన్న విమర్శలున్నాయి. అన్ని ప్రభుత్వ కార్యాలయాల్లోను, అధికారుల వద్ద ఆయన వర్గీయుల మాటే చెల్లుబాటవుతోంది. దీనికి తోడు పులివెందులలో భూకబ్జాలు, బలవంతపు వసూళ్లు ఎక్కువయ్యాయి. వైసీపీ ముఖ్య నేతల అండదండలతోనే ఇవన్నీ జరుగుతున్న నేపథ్యంలో ఎవరి వద్దకు వెళ్లాలో ప్రజలకు తెలియని పరిస్థితి. పోలీసు స్టేషన్‌కు వెళ్లినా ప్రయోజనం ఉండదని అడిగిన మొత్తం ఇచ్చేస్తున్నట్లు బాధితులు అంటున్నారు. చక్రాయపేట మండలానికి వైసీపీ ఇన్‌చార్జి వైఎస్ కొండారెడ్డి ఉన్నారు. మండలంలో జాతీయ రహదారి పనులకు సంబంధించి ఈయన డబ్బు డిమాండ్ చేశారని కాంట్రాక్టర్ ఫిర్యాదు చేయడంతో గతేడాది కొండారెడ్డిని పోలీసులు కొన్ని నెలలు జిల్లా బహిష్కరించారు. పులివెందులలో కొందరు సాక్షాత్తు కలెక్టర్ సంతకాన్నే ఫోర్జరీ చేసి భూములను ఆక్రమించారని కేసు నమోదైంది.



బీటెక్ రవి

రూ.500 నోటు హల్‌చల్

సార్వత్రిక ఎన్నికల్లో కట్టలు తెగిన కరెన్సీ ● నగదు పంపిణీ షురూ ● చిందేసిన కరెన్సీ



బద్వేలు, మే11: ఓటరును ప్రలోభాలకు గురిచేసిందెవరో కానీ ఆయనకో దండం పెట్టాలి. ఇప్పుడు మర్రిచెట్టు ఊడల్లా పెనవేసుకుని పోయింది. శనివారం సాయంత్రం ఐదు గంటలకు ప్రచారం ముగిసింది. అయితే ఇప్పటికే ప్రలోభాల పర్వానికి తెరదీశారు. దీంతో నాయకుల చేతుల్లో వందల మేరకు రూ.500 కరెన్సీ తీసుకుని బయలు దేరారు. ఎక్కడ చూసినా రూ. 500 నోటు చిందేస్తోందని చెప్పవచ్చు. నియోజకవర్గంలో యంత్రాంగం పోలింగ్‌కు సమాయత్తమవుతోంది. అభ్యర్థులు ఎన్నికల నిర్వహణ మొదలు పెట్టారు. నాయకులు నియోజకవర్గాల్లో నగదు పంపిణీకి శ్రీకారం చుట్టారు. శుక్రవారం ఓటర్లకు నగదు పంపిణీ మొదలైంది. భారీగా డబ్బులేనిదే ఎన్నికలు లేవనేది వాస్తవం. ఎన్నికల వేళ కోట్లు నేతలు ఖర్చు చేస్తున్నారు. బద్వేలు నియోజకవర్గంలో టీడీపీ, జనసేన, బీజేపీ అభ్యర్థులు వైసీపీ, కాంగ్రెస్ పార్టీలు సైతం తమదైన రీతిలో ప్రచారం నిర్వహించారు. అధికారం దక్కించుకోవాలని ఎవరికి వారు పోటాపోటీగా ప్రచారం నిర్వహించారు. ఈ ఎన్నికల్లో వైసీపీ నేతలు ఎలాగైనా విజయం సాధిం చాలని విచ్చలవిడిగా డబ్బులు ఖర్చు చేస్తున్నారు. ఈ సారి ఎన్నికల్లో డబ్బు, మద్యం ఏరులై పారిందనేదాంట్లో ఎలాంటి సందేహం లేదు. ఎమ్మెల్యేగా పోటీలో ఉన్న అభ్యర్థి రూ.40 లక్షలు, ఎంపీగా బరిలో ఉన్న అభ్యర్థులు రూ.95 లక్షలకు మించి ఖర్చు చేయకూడదని నిబంధన ఉండగా ఈ ఖర్చులు రికార్డులకే పరిమితమవుతాయన్న వాస్తవం జగమెరిగిన సత్యమని రాజకీయ విశ్లేషకులు పేర్కొంటున్నారు. బహిరంగ సభలు, రోడ్‌షోలు, రోజు వారి కార్యకర్తల ఖర్చులు , పార్టీ కార్యక్రమాల నిర్వహణ ప్రచార ఖర్చులు ఇలా అన్నీ కలిసి అంచనాలు దాటుతాయి. ఒక్క నామినేషన్ రోజు చేసిన ఖర్చే అతని స్థాయి తెలుస్తోంది. అభ్యర్థి ఎవరైనా సరే నోటు ఇవ్వాల్సిందేనని జనం పట్టుబడుతున్నారు. అభిమానం వేరు... ఓటు విలువ వేరు అని తేల్చేస్తున్నారు. ఇంతకాలం ఈలలు కొడుతూ, డ్యాన్స్‌లు వేసిన కార్యకర్తలు కూడా డబ్బుకోసం వెంపర్లాడుతున్నారు. ఇప్పటికే వైసీపీకి చెందిన వారు రూ.1500 నుంచి 2 వేల వరకు ఓటర్లకు పంపిణీ చేస్తున్నట్లు సమాచారం. ఈ ఎన్నికల్లో డబ్బు పంపిణీ ప్రభావం మరీ ఎక్కువగా కనిపిస్తోంది. ఓటర్ల నాడి చిక్కక నేతలు తలలు పట్టుకుంటున్నారు.

అన్నమయ్య జిల్లాలో పోలింగ్ కేంద్రాలు ఇవే

రాయచోటిటౌన్, మే11: జరగనున్న సార్వత్రిక ఎన్నికలకు సంబంధించి అన్నమయ్య జిల్లా లో అన్ని పోలింగ్ కేంద్రాల్లో అధికారులు ఏర్పాట్లను పూర్తి చేశారు. అన్నమయ్య జిల్లా వ్యాప్తంగా 1609 పోలింగ్ కేంద్రాలు ఉండగా అందులో 125- రాజంపేట నియోజకవర్గంలో 288 కేంద్రాలు, 127-కోడూరు నియోజకవర్గంలో 252 కేంద్రాలు, 128-రాయచోటి నియోజకవర్గంలో 292 కేంద్రాలు, 162-తంబల్లపల్లె నియోజకవర్గంలో 236 కేంద్రాలు, 163-పీలేరు నియోజకవర్గంలో 281 పోలింగ్ కేంద్రాలు, 164-మదనపల్లె నియోజకవర్గంలో 260 కేంద్రాల చొప్పున మొత్తం 1609 పోలింగ్ కేంద్రాలు ఉన్నాయి. రాయచోటి నియోజక వర్గం మొత్తం పోలింగ్ 292 కేంద్రాల్లో మండలాల వారీ పోలింగ్ కేంద్రాల వివరాలు ఇలా ఉన్నాయి. రాయచోటి మండలంలో 32 పోలింగ్ కేంద్రాలు, లక్కిరెడ్డిపల్లె మండలంలో 33 పోలింగ్ కేంద్రాలు, చిన్నమండెం మండలంలో 32 పోలింగ్ కేంద్రాలు, గాలివీడు మండ లంలో 44 పోలింగ్ కేంద్రాలు, సంబేపల్లె మండలంలో 36 పోలింగ్ కేంద్రాల చొప్పున ఉండగా అందులో ఎన్నికల అధికారులు అన్ని రకాల ఏర్పాట్లను పూర్తి చేశారు.

పోలింగ్ రోజు మాక్ పోల్

మైదుకూరు, మే 11: పోలింగ్ రోజు 13న సోమవారం రోజు ప్రతి పోలింగ్ కేంద్రంలో మాక్ పోల్ నిర్వహిస్తారు. పోలింగ్ ప్రారంభం కావడానికి 90 నిమిషాల ముందు పోలింగ్ ఏజంట్ల సమక్షంలో అధికారులు ఈ మాక్ పోల్ నిర్వహిస్తారు. ఇందులో 50 ఓట్లు వేయడం ద్వారా నోటా సహా పోటీలో ఉన్న ప్రతి అభ్యర్థి నమోదైన ఓట్లను నిర్ధారి స్తారు. కంట్రోల్ యూనిట్ ఎలక్ట్రానిక్ ఫలితాలు, వీవీ ప్యాట్ స్లిప్‌ల కౌంట్‌ను ఏజెంట్ల సమక్షంలోనే లెక్కించి చూపిస్తారు. ఈ మాక్ పోల్‌లో ఈవీఎంలో ఏమైనా తేడా ఉంటే మారుస్తారు. అన్నీ సక్రమంగా ఉంటే విజయవంతగా నిర్వహించినట్లుగా ప్రిసైడింగ్ ఆఫీసర్ రిపోర్టులో సర్టిఫికెట్‌ను పొందు పరుస్తారు. మాక్ పోల్ ప్రక్రియ ముగిసిన వెంటనే ఆ డేటాను క్లియర్ చేసేందుకు కంట్రోల్ యూనిట్‌లోని క్లియర్ బటన్ నొక్కుతా రు. మాక్ పోల్ ఓట్లను తొలగించిన తర్వాత సీయూలో ఓట్లు నమోదు కాలేదన్న విషయాన్ని అక్కడి పోలింగ్ ఏజెంట్లకు ప్రదర్శించి చూపుతారు. ఈ మాక్ పోల్ స్లిప్‌లను వీవీ ప్యాట్ స్లిప్ కంపార్టుమెంట్ నుంచి బయటకు తీసి వాటిని మాక్ పోల్ స్లిప్ అని స్టాంప్ వేస్తారు. అసలైన పోలింగ్ ప్రారంభానికి ముందుకు ప్రత్యేకంగా సీలు వేసిన నలుపు కవర్‌లో మాక్ పోల్ స్లిప్‌లను ఉంచి పోలింగ్ ఏజంట్లకు చూపుతారు. పోలింగ్ ఏజంట్ల సమక్షంలో ఈవీఎంలు, వీవీ ప్యాట్‌లకు సీలు వేస్తారు. అసలు పోల్ ప్రారంభించే ముందు సీళ్లపై ఏజెంట్ల సంతకం తీసుకుంటారు.

పోలింగ్ కేంద్రం, బూత్ ఒక్కటి కాదా

కలికిరి, మే 11: ఎన్నికల్లో ఓటింగ్ ప్రక్రియ జరిగే ప్రదేశాన్ని పోలింగ్ కేంద్రం లేదా పోలింగ్ బూత్ అని పిలవడం పరిపాటి. అయితే పోలింగ్ కేంద్రానికి, పోలింగ్ బూత్‌కు వ్యత్యాసముంది. ఓటింగ్ కంపార్టుమెంటును ఏర్పాటు చేసే గదిని మాత్రమే పోలింగ్ బూత్ అంటారు. ఇలాంటి ఒక బూత్‌గానీ, కొన్ని బూత్‌లుగానీ ఏర్పాటు చేసే ప్రాంతాన్ని పోలింగ్ కేంద్రం అని వ్యవహరిస్తారు. ఉదాహరణకు ఒక జడ్పీ హైస్కూల్‌లో తరగతుల వారీగా కొన్ని బూత్‌లు ఏర్పాటై వుంటాయనుకుంటే. ఫలానా జడ్పీ హైస్కూల్ 10 తరగతి గదిలో పలాన నంబరుతో బూత్‌ను ఏర్పాటు చేస్తారు. ఈ జడ్పీ హైస్కూల్‌లో ఒకటే కాకుండా మరిన్ని పోలింగ్ బూత్‌లు ఉండొచ్చు. ఇక్కడ జడ్పీ హైస్కూల్‌ను పోలింగ్ కేంద్రం గాను, బూత్ ఏర్పాటైన గదిని పోలింగ్ బూత్ గానూ వ్యవహరిస్తారు.

ఓటర్లకు ఇబ్బంది కలగకూడదు

కడప(కలెక్టరేట్) మే 11: ఓటింగ్ కోసం ఇతర ప్రాంతాల నుంచి జిల్లాకు వచ్చే స్థానిక ఓటర్లకు చెక్ పోస్టుల వద్ద ఎలాంటి ఇబ్బందులు పెట్టకుండా ఓటరు గుర్తింపు కార్డును చూసి జిల్లాలోకి అనుమతించాలని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ విజయరామరాజు శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. 13న ఓటింగ్ ప్రక్రియ కోసం వచ్చే ఓటర్లకు ఇబ్బందులు ఎదురైతే టోల్ ఫ్రీ నెంబరు 08562-315672కు కాల్ చేయాలని తెలిపారు.

అభివృద్ధి దిశగా నడిపించుకుందాం : పుట్టా




పుట్టా సుధాకర్‌యాదవ్ సమక్షంలో టీడీపీలో చేరుతున్న బ్రహ్మంగారిమఠం మండల వాసులు, దువ్వూరు మండలంలో చిన్నసింగనపల్లె గ్రామస్థులు

మైదుకూరు, మే 11 : గత ఎన్నికల్లో 2 సార్లు ఓడిపోయా, అయినా మూడో సారి పోటీ చేస్తున్నా సైకిల్ గుర్తుకు ఓట్లేసి తనను గెలిపిస్తే మైదుకూరును అభివృద్ధి దిశగా నడిపించుకుంటామంటూ టీడీపీ అభ్యర్థి పుట్టా సుధాకర్ యాదవ్ ఓటర్లకు విజ్ఞప్తి చేశారు. శనివారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ 12 ఏళ్లగా మైదుకూరు వాసుల కష్టాలు చూశాను, కసిగా అభివృద్ధిలో బాటలో నడిపిస్తానన్నారు. మీ అమూలమైన ఓటును సైకిల్ గుర్తుపై వేసి గెలిపించాలని ఓటర్లను అభ్యర్థించారు. ఈ ఎన్నికల్లో గెలిపిస్తే రాజోలి రిజర్వాయర్‌ను నిర్మిస్తానని, అభివృద్ధిబాటలో నడిపించి శాశ్వతంగా మీ గుండెల్లో ఉండేలా అహర్నిశలు కృషి చేస్తానన్నారు.

పుట్టా సుధాకర్‌యాదవ్ సమక్షంలో 35 కుటుంబాలు టీడీపీలో చేరిక

బ్రహ్మంగారిమఠం, మే 11 : బ్రహ్మంగారిమఠం మండలంలోని గోపిరెడ్డిపల్లెకు చెందిన మలినేని రామయ్య, సుబ్బరాయుడు, రమణయ్య, రమేశ్, రంగయ్యతో పాటు వారి అనుచర వర్గం 30 కుటుంబాలు, బ్రహ్మంగారిమఠం మండల కేంద్రంలోని కొత్తూరు గ్రామానికి చెందిన ఆవుల దస్తగిరి, దాసరి రాంబాబు, కిరణ్, రమణయ్య శనివారం మైదుకూరు నియోజకవర్గం టీడీపీ ఎమ్మెల్యే అభ్యర్థి పుట్టా సుధాకర్ యాదవ్ సమక్షంలో పార్టీలో చేరారు.

పుట్టా ఆనంద్ సమక్షంలో 10 కుటుంబాలు టీడీపీలో చేరిక..: మండలంలోని గంగిరెడ్డిపల్లెకు చెందిన అంకిరెడ్డిపల్లె నారాయణరెడ్డి, విజయమ్మ, వారి అనుచర వర్గం పది కుటుంబాలు పుట్టా ఆనంద్‌యాదవ్ సమక్షంలో టీడీపీలో చేరారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు చెన్నుపల్లె సుబ్బారెడ్డి, ముడుమాల పోలిరెడ్డి, ఎస్ఆర్ శ్రీనివాసులరెడ్డి, మణ్యం రవీంద్రారెడ్డి, మందగిరి రామయ్య, కొండ ఓబయ్య, సారె రామా నాయుడు, పెంచల్‌రెడ్డి, బోలా శ్రీనివాసులు, తిప్పన పట్టాభిరాముడు, అరవ రఘు, గోవిందాయపల్లె శ్రీరాములు, సుబ్బారెడ్డి, పురుషోత్తంరెడ్డి తదితర టీడీపీ నేతలు పాల్గొన్నారు.



బీమఠం... పుట్టా ఆనంద్‌యాదవ్ సమక్షంలో చేరిన గంగిరెడ్డిపల్లె గ్రామ ప్రజలు

చిన్నసింగనపల్లెవాసులు టీడీపీలో చేరిక

దువ్వూరు(మైదుకూరు), మే 11 : దువ్వూరు మండలం చిన్నసింగనపల్లె ఎస్సీ కాలనీకి చెందిన వైసీపీ నాయకులు నారుపల్లె శ్రీనివాసులురెడ్డి ఆధ్వర్యంలో తీట్ల గంగన్న, యాకోబు, జయరాజ్, రాజు, ఓబులేసు తదితరులు శనివారం ప్రొద్దుటూరులోని టీడీపీ అభ్యర్థి పుట్టా సుధాకర్ యాదవ్ నివాసానికి చేరుకొని టీడీపీలో చేరారు. ఈ కార్యక్రమంలో నాయకులు పాల్గొన్నారు.

దుష్టపాలనకు చరమగీతం పాడండి




బద్వేలు...లక్ష్మీపాలెం గ్రామంలో ప్రచారంలో పాల్గొన్న బొజ్జ రోశన్న, ప్రచారంలో మహిళలతో మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్యే విజయమ్మ

బద్వేలుటౌన్ మే 11 : ఐదేళ్ల అరాచక, దుష్టపాలనకు చరమగీతంపాడి అభివృద్ధికి పట్టం కట్టాలని బీజేపీ ఎమ్మెల్యే అభ్యర్థి బొజ్జ రోశన్న అన్నారు. శనివారం లక్ష్మీపాలెం గ్రామంలో ఇంటింటికి తిరిగి కమలంగుర్తుపై ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలంటూ ఆయన ప్రజలను కోరారు. ఈ కార్యక్రమంలో పీరయ్య, గురురాజా, కుమార్, దద్దం వెంకటేశ్వర్లు, బీజేపీ, జనసేన, టీడీపీ నాయకులు పాల్గొన్నారు.

వైసీపీ ప్రభుత్వానికి కౌంట్‌డౌన్ మొదలైంది..: వైసీపీ ప్రభుత్వానికి కౌంట్‌డౌన్ మొదలైందని మాజీ ఎమ్మెల్యే విజయమ్మ అన్నారు. ప్రచారంలో చివరిరోజు శివరామనగర్‌లో కమలం గుర్తుకు ఓటు వేయాలంటూ ఇంటింటి ప్రచారం నిర్వహిం చారు. ఈ కార్యక్రమంలో రవి కుమార్‌రెడ్డి, చంద్ర శేఖర్‌రెడ్డి, సుబ్బారెడ్డి, మస్తాన య్య, రామచంద్రయ్య, రామ సుబ్బయ్య, టీడీపీ, జనసేన, బీజేపీ నాయకులు, మహిళలు పాల్గొన్నారు.

ఎన్డీఏ గెలుపుతో బద్వేలు చరిత్రను తిరగరాస్తాం..: ఎన్డీఏ కూటమి బీజేపీ ఎమ్మెల్యే అభ్యర్థి బొజ్జ రోశన్న గెలుపుతో బద్వేలు చరిత్రను తిరగరాస్తామని బీజేపీ ఎమ్మెల్యే అభ్యర్థి బొజ్జ రోశన్న, టీడీపీ నియోజకవర్గ సమన్వయకర్త రితేష్‌కుమార్‌రెడ్డి, బీజేపీ పార్లమెంట్ కన్వీనర్ బొమ్మన సుబ్బరాయుడు అన్నారు. ప్రచారంలో చివరిరోజు భాగంగా మున్సిపాలిటీపరిధిలోని బోవిళ్లవారిపల్లె,తొట్టిగారిపల్లె, చెన్నంపల్లె తదితర కాలనీల్లో కమలంగుర్తుకు ఓటువేసి బొజ్జ రోశన్నను అత్యధిక మెజార్టీతో గెలిపించాలంటూ ఉత్సాహంగా ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సుబ్బారెడ్డి, వీరారెడ్డి, జీవీ సుబ్బారెడ్డి, బీజేపీ, జనసేన, టీడీపీ నాయకులు పాల్గొన్నారు.

పోరుమామిళ్ల..: సార్వత్రిక ఎన్నికలకు సంబంధించి కూటమి అభ్యర్థి బొజ్జ రోశన్నను గెలిపించాలని కోరుతూ ఎన్నికల ప్రచారం చేశారు. శనివారం పోరుమామిళ్లమండలంలోని ఎస్సీ కాలనీలో బీజేపీ అభ్యర్థి బొజ్జ రోశన్న సోదరుడు చిన్నయ్య ఇంటింటి ప్రచారం చేశారు. అలాగే మూలవీధి, తంబాబావివీధితో పాటు మరికొన్ని ప్రాంతాల్లో బొజ్జ రోశన్నను, ఎంపీ అభ్యర్థి భూపేశ్‌రెడ్డిని గెలిపించాలని కోరారు.కార్యక్రమంలో బీజేపీ, టీ డీపీ, జనసేన కార్యకర్తలు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.



దమ్మనపల్లెలో ఎన్నికల ప్రచారం చేస్తున్న బొజ్జ చిన్నయ్య



తొట్టిగారిపల్లె ప్రచారంలో పాల్గొన్న బొజ్జ రోశన్న, రితేష్‌కుమార్‌రెడ్డి

భారీగా ఎన్డీయే కూటమిలోకి చేరికలు

● కండువాలు కప్పి ఆహ్వానించిన భూపేశ్‌రెడ్డి, ఆదినారాయణరెడ్డి

జమ్మలమడుగు, మే 11: జమ్మలమడుగులో శనివారం ఉదయం టీడీపీ కార్యాలయ ఆవరణంలో ఎన్డీయే కూటమిలోకి భారీగా చేరికలు జరిగాయి. జమ్మలమడుగు మండలంలోని గూడెం చెరువు, మున్సిపాలిటీ పరిధిలోని కన్నెలూరు, ముద్దనూరు మండలం, మైలవరం తదితర ప్రాంతాలకు చెందిన వారు ఎన్డీయే కూటమిలోకి చేరారు. చేరిన వారికి మొదట గూడెం చెరువుకు చెందిన దండే శేషారెడ్డి, షబ్బీర్, తదితరులకు ఆదినారాయణరెడ్డి, భూపేశ్‌రెడ్డి కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా పార్టీలో చేరినవారు వైసీపీలో సరైన గుర్తింపులేక నిర్లక్ష్యంగా మాట్లాడుతుండడం వలన తామంతా ఆదినారాయణరెడ్డి, భూపేశ్‌రెడ్డి సమక్షంలో పార్టీలో చేరినట్లు పలువురు తెలిపారు. ఆదినారాయణరెడ్డి మాట్లాడుతూ తాను గతంలో ఎమ్మెల్యేగా ఉన్నప్పటి నుంచి జమ్మలమడుగు అసెంబ్లీ నియోజకవర్గానికి అభివృద్ధి చేసి ఉంటే తనకు గుర్తించాలని అన్నారు. మహిళలకు కుట్టు శిక్షణ కేంద్రాలు ఏర్పాటు చేసి వారు ఆర్థికంగా అభివృద్ధి చెందేందుకు కృషి చేశానన్నారు. ఆస్పత్రిలో పేద ప్రజలకు వైద్యం అందించేందుకు వైద్యం కోసం, మందులకోసం ప్రతినెల డబ్బులు ఇచ్చానని, మెడికల్ క్యాంపులు నిర్వహించానని అన్నారు. న్యాక్ సెంటర్ ఏర్పాటు చేశానని, రోడ్లు తదితర అభివృద్ధి కార్యక్రమాలు చేశానన్నారు. అందుకే తాను ధైర్యంగా ప్రజల వద్దకు వెళ్లి కమలం గుర్తుకు ఓటు వేయాలని అడుగుతున్నానన్నారు. ప్రస్తుతం వైసీపీ హయాంలో జమ్మలమడుగు నియోజకవర్గంలోనే కాకుండా ఎక్కడా ఎలాంటి అభివృద్ధి పనులు చేపట్టలేదని పెద్ద అంగళ్లు, చిన్న అంగళ్లు తెరచి దోచుకున్నారన్నారు. అలాంటి వ్యక్తులు ప్రజలకు ఓటు అడిగే హక్కులేదన్నారు. మే 13వ తేదీ జరిగే సార్వత్రిక ఎన్నికల్లో జమ్మలమడుగు నుంచి ఎమ్మెల్యే అభ్యర్థిగా తనకు కమలం గుర్తుకు, భూపేశ్‌రెడ్డి ఎంపీ అభ్యర్థి సైకిల్ గుర్తుకు ఓటు వేసి ఆదరించాల కోరారు.



జమ్మలమడుగులో పార్టీలోకి చేర్చుకుంటున్న ఆదినారాయణరెడ్డి, భూపేశ్‌రెడ్డి

ముద్దనూరు..: మండల పరిధి ఆరవేటిపల్లె గ్రామంలో వైసీపీకి చెందిన 140కుటుంబాలు శనివారం బీజేపీలోకి చేరాయి. జమ్మలమడుగులో వారికి బీజేపీ ఎమ్మెల్యే అభ్యర్థి ఆదినారాయణరెడ్డి, టీడీపీ ఎంపీ అభ్యర్థి భూపేశ్‌రెడ్డి కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. చేరిన వారిలో పత్రసంఘం జిల్లా నాయకులు కత్తెం లక్షుమయ్య, కృష్ణమనాయుడు, కుమారనాయుడు, భీమానాయుడు, ఆంజనేయులు, చిల్లా బాలసుబ్బయ్య, తాటి బాలవరదరాజులు తోపాటు దాదాపు 140కుటుంబాలు బీజేపీ తీర్థం పుచ్చుకున్నాయి.

జమ్మలమడుగు..: జమ్మలమడుగులో శనివారం పట్టణంలోని పాత బస్టాండు గాంధీ విగ్రహం వద్ద నుంచి పూల అంగళ్లు , ప్రభుత్వ బాలికల హైస్కూలు వీధిలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఆయన దుకాణాల వద్దకు వెళ్లి ఎన్డీయే కూటమి అభ్యర్థులైన తనకు, భూపేశ్‌రెడ్డికి కమలం, సైకిల్ గుర్తులపై ఓటు వేసి గెలిపించాలని అభ్యర్థించారు.

లక్ష్మీ నరసింహుడికి ప్రత్యేక పూజలు



బద్వేలు రూరల్, మే 11 : మున్సిపల్ పరిధిలోని వల్లెరవారిపల్లె గ్రామంలో వెలసిన శ్రీలక్ష్మి నరసింహ స్వామి ఆలయంలో వైశాఖ మాసం మొదటి శనివారం సందర్భంగా స్వామి అమ్మవార్లకు ప్రత్యేక అభిషేకం అనంతరం ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం ఆలయ నిర్వాహకులు మాట్లాడుతూ ఈ నెల 22 నుంచి 24 వరకు స్వామి వారి బ్రహ్మోత్సవాలు నిర్వహిస్తామన్నారు. కాగా 24న బండలాగుడు పోటీలు ఉంటాయని భక్తులు అధిక సంఖ్యలో పాల్గొనాలని కోరారు.

కదిరివారిపల్లెలో హైటెన్షన్

● ఆది ప్రచారానికి వస్తారని పోలీస్ పికెట్



ఎర్రగుంట్ల, మే 11: ఎర్రగుంట్ల మండలంలోని కదివారిపల్లెలో శనివారం హైటెన్షన్ నెలకొంది. శనివారం సార్వత్రిక ఎన్నికల ప్రచారానికి చివరిరోజు కావడంతో ఎన్డీయే ఎమ్మెల్యే అభ్యర్థి ఆదినారాయణరెడ్డి మండలంలోని కదిరివారిపలె ్లలో ప్రచారానికి వస్తున్నారన్న సమాచారం పోలీసులకు అందింది. దీంతో వెంటనే ఎర్రగుంట్ల సీఐ ఈశ్వరయ్య ఆధ్వ ర్యంలోని పోలీసుబృందం అలర్ట్ అయింది. ఈ గ్రామం ప్రస్తుత ఎమ్మెల్యే డాక్టర్ సుధీర్‌రెడ్డికి అత్యంత పట్టున్న గ్రామం. ఇక్కడ ప్రచారానికి వస్తే సుధీర్‌రెడ్డి కూడా ఆది సొంతగ్రామం దేవగుడికి వెళ్తారన్న సమాచారం పోలీసులకు తెలిసింది. దీంతో పోలీసు ఉన్నతాధికారులకు సమాచారం పంపారు. అయినప్పటికి ఆది ఇక్కడికి ప్రచారానికి తప్పకుండా వస్తారని సమాచారం మరోసారి రావడంతో పోలీసులు బందోబస్తును పటిష్టం చేశారు. ఉదయం నుంచి సాయంత్రం వరకు పోలీసులు అక్కడే ఉన్నారు. సాయంత్రం వరకు ఆదినారాయణరెడ్డి ప్రచారానికి రాకపోవడంతో ఊపిరిపీల్చుకున్నారు.

కూటమి అభ్యర్థులకే రాష్ట్ర సగర సంఘం మద్దతు



మాట్లాడుతున్న సగర జేఏసీ చైర్మన్ మాదాసు మురళి

ప్రొద్దుటూరు టౌన్, మే 11: టీడీపీ, బీజేపీ, జనసేన కూటమి అభ్యర్థులకే రాష్ట్ర సగర (ఉప్పర) సంఘం మద్దతు తెలుపుతున్నట్లు సగర జేఏసీ రాష్ట్ర చైర్మన్ మాదాసు మురళి తెలిపారు. శనివారం జిల్లా సగర సంఘం కార్యాలయంలో విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ గతంలో జగన్‌మోహన్‌రెడ్డి రాజ్యాంగ పదవులతోపాటు బీసీ-బీలో ఉన్న సగరులను బీసీ-ఏలోకి చేర్చి విద్య, ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పిస్తామని హామీ ఇచ్చి ముఖ్యమంత్రి అయిన తర్వాత మొండి చేయి చూపారని విమర్శించారు. సగర కార్పొరేషన్‌కు ఒక్క రూపాయి కేటాయించకుండా నిర్వీర్యం చేశారని పేర్కొన్నారు. ప్రొద్దుటూరు ఎమ్మెల్యే రాచమల్లు ప్రసాద్‌రెడ్డి సగర కల్యాణ మండపానికి నిధులు ఇస్తానని మాయమాటలు చెబుతూ సగరుల ఓట్లు పొందే ప్రయత్నం చేస్తున్నారే తప్ప ఇంతవరకు డబ్బులు ఇవ్వలేదన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న సగరులు టీడీపీ, బీజేపీ, జనసేన కూటమి అభ్యర్థులకు ఓట్లు వేసి గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సగర సంఘం రాష్ట్ర కార్యదర్శి రాజశేఖర్, జిల్లా ప్రధాన కార్యదర్శి వెంకటేష్, ఉపాధ్యక్షులు సుబ్బరాయుడు, రవి, చంద్ర, తదితరులు పాల్గొన్నారు.

ముగిసిన ప్రచారాలు..మూగబోయిన మైకులు



పుల్లూరు పంచాయతీలో ప్రచారంలో పాల్గొన్న టీడీపీ నాయకులు

ఖాజీపేట, మే 11: మండల వ్యాప్తంగా కొన్ని రోజులుగా ఒకరికి మించి మరొకరు ఆటోలకు మైకులు బిగించి ప్రచారాలు నిర్వహించారు. సోమవారం ఎన్నికలు జరుగుతుండడంతో శనివారం సాయంత్రం మైకులు బంద్ చేయడంతోపాటు ప్రచారాలు జోరుగా నిర్వహించారు. సాయంత్రం ప్రచారాలు ముగియడంతో రోడ్లన్నీ మూగబోయాయి. చివరిరోజు శనివారం మండల పరిధిలోని పుల్లూరు, పత్తూరు, కూనవారిపల్లె, కొత్తపేట పంచాయతీల్లో టీడీపీ జోరుగా ప్రచారం చేసింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పుట్టా సుధాకర్‌యాదవ్‌ను అత్యధిక మెజార్టీతో గెలిపించుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు నంద్యాల సుబ్బయ్య, ఫరూక్, కోరా చంద్ర ఓబుళరెడ్డి, ప్రతాప్‌రెడ్డి, గంగిరెడ్డి, క్రిష్టారెడ్డి, మల్లికార్జునరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

14 నుంచి అగస్త్యేశ్వరస్వామి బ్రహ్మోత్సవాలు



బ్రహ్మోత్సవాల ఆహ్వాన పత్రాలను ఆవిష్కరిస్తున్న దృశ్యం

ప్రొద్దుటూరు టౌన్, మే 11: అగస్త్యేశ్వరస్వామి ఆలయంలో ఈనెల 14 నుంచి 26వ తేదీ వరకు స్వామివారి బ్రహ్మోత్సవాలను వైభవంగా నిర్వహించనున్నట్లు ఆలయ చైర్మన్ కొత్తమిద్దె రఘురామిరెడ్డి తెలిపారు. శనివారం అగస్త్యేశ్వరస్వామి ఆలయంలో బ్రహ్మోత్సవాల ఆహ్వాన పత్రాలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అగస్త్యేశ్వరస్వామి రాజరాజేశ్వరి దేవి అమ్మవారికి విశేష పూజలు, ప్రత్యేక అలంకరణ, వాహనోత్సవం, సాయంత్రం 6 గంటలకు సాంస్కృతిక కార్యక్రమాలు, ఆధ్యాత్మిక కార్యక్రమాలు ఉంటాయన్నారు. 15వ తేదీ సాయంత్రం గంగారాజేశ్వరి సమేత అగస్త్యేశ్వరస్వామి కల్యాణోత్సవం, 16వ తేదీ సాయంత్రం స్వామివారి గ్రామోత్సవం, 23వ తేదీ రథోత్సవం, 24వ తేదీ వసంతోత్సవం, మధ్యాహ్నం అన్నప్రసాద వినియోగం, 25న పవలింపు సేవ, 26న శాంతి ఉత్సవం ఉంటాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆలయ పాలక మండలి సభ్యులు మల్లికార్జునశెట్టి, గోవర్ధన్‌రెడ్డి, వెంకటసుబ్బయ్య, వెంకటేషు, నాగేశ్వరి, భారతి, సావిత్రమ్మ, మహేష్‌శర్మ, తదితరులు పాల్గొన్నారు.

వైసీపీ ఓట్ల డబ్బు పంపిణీలో రభస

బి.కోడూరు, మే 11 : మండల పరిధిలోని సిరిగిరిపల్లె గ్రామంలో శనివారం రాత్రి వైసీపీ నాయకులు ఓట్లకు డబ్బు పంపిణీలో రభస జరిగింది. శిరిగిరిపల్లె గ్రామానికి చెందిన రేషన్ డీలరు రామచంద్రారెడ్డి ఎమ్మెల్సీడీసీ గోవిందరెడ్డితో గిట్టక విశ్వనాధరెడ్డి వద్దకు చేరారు. అయితే అదే గ్రామానికి చెందిన గోవిందరెడ్డి వర్గానికి చెందిన ముగ్గురు డబ్బులు పంపిణీ చేస్తుండగా ఇన్ని సంవ త్సరాలు వైఎస్ఆర్ పార్టీకి నేను ఎంతో ఖర్చు పెట్టాను మీలో ఎవరైనా ఒక్క రూపాయి పార్టీకి ఖర్చు పెడతారా, మిమ్మల్ని డబ్బులు పంచమని పంపించినోడు ఎవడు, పంచేందుకు మీరెవర్రా అంటూ డీలరు ఘర్షణ పడ్డారు. దీంతో గోవిందరెడ్డి వర్గం ఓట్లకు డబ్బులు పంపిణీ చేయకుండా వెళ్లిపోయారు. దీంతో ప్రస్తుతం ఓట్ల డబ్బుల పంపిణీ ఆగిపోయినట్లు సమాచారం.

మాఫియా ప్రభుత్వానికి త్వరలో చెక్

● 30 ఏళ్ల తరువాత కడప పార్లమెంటు నుంచి టీడీపీ గెలుస్తుంది
● మీ అందరికీ అండగా ఉంటా : టీడీపీ కడప పార్లమెంటు అభ్యర్థి చదిపిరాళ్ల భూపేశ్‌రెడ్డి



ముద్దనూరు మండలంలోని ఆరవేటిపల్లెకు చెందిన వైసీపీ నేతలను టీడీపీలో చేర్చుకుంటున్న భూపేశ్‌రెడ్డి

(కడప -ఆంధ్రజ్యోతి): 30 ఏళ్ల తరువాత కడప పార్లమెంటు నుంచి టీడీపీ అభ్యర్థిగా నేను గెలుస్తున్నాను. నన్ను నమ్ముకుని జమ్మలమడుగు, ఇతర ప్రాంతాల నుంచి వచ్చినవారికి నేను అండగా ఉంటాను. మీకు ఏ సమస్య వచ్చినా నేను స్పందిస్తానని కడప టీడీపీ అభ్యర్థి చదిపిరాళ్ల భూపేశ్‌రెడ్డి హామీ ఇచ్చారు. శనివారం జమ్మలమడుగు, ముద్దనూరు మండలాల నుంచి పెద్దఎత్తున వైసీపీ కార్యకర్తలు టీడీపీలో చేరారు. ఈ సందర్భంగా భూపేష్‌రెడ్డి మాట్లాడుతూ జగన్ పాలనలో అన్ని వర్గాలకు అన్యాయం జరిగింది. జనమంతా జగన్ ప్రభుత్వానికి వ్యతిరేకంగా కసిగా ఉన్నారు. ఎంపీ అవినాశ్ ఏమీ చేయలేదు. అందుకే జనం నన్ను గెలిపించేందుకు సిద్ధమయ్యారు. కడప పార్లమెంటు ఏర్పడిన తరువాత ఒక్కసారి మాత్రమే టీడీపీ గెలిచింది. ఈ సారి నేను గెలిచి చరిత్ర సృష్టిస్తున్నాను. కష్టకాలంలో నా వెంట ఉన్న వారందరికీ ఆదుకుంటాను అంటూ భరోసా ఇచ్చారు. తొలిసారిగా నేను కడప ఎంపీగా పోటీ చేస్తున్నా. అయితే నేను టీడీపీ కేడరు అక్కున చేర్చుకుని ఘనస్వాగతం పలికింది ఇదే విధంగా పనిచేయాలని సూచించారు.



మోరగుడి వైసీపీ కార్యకర్తలను కండువా వేసి తెలుగుదేశం పార్టీలోకి ఆహ్వానిస్తున్న భూపేశ్‌రెడ్డి

ఎన్నికలకు ప్రత్యేక బందోబస్తు

●జమ్మలమడుగులో 144 సెక్షన్ అమలు ● 315 పోలింగ్ కేంద్రాలకు 1100 మందికిపైగా పోలీసు సిబ్బంది నియామకం
● ఎన్నికలు ప్రశాంతంగా నిర్వహించబోతున్నాం ● అడిషనల్ ఎస్పీ వెంకటరాముడు ● డీఎస్పీ యశ్వంత్

జమ్మలమడుగు, మే 11: జమ్మలమడుగులో ఈనెల 13వ తేదీ జరిగే సార్వత్రిక ఎన్నికలకు 315 పోలింగ్ కేంద్రాల్లో ప్రత్యేక బందోబస్తు ఏర్పాటు చేసినట్లు అడిషనల్ ఎస్పీ వెంకటరాముడు, డీఎస్పీ యశ్వంత్ సూచించారు. శనివారం మధ్యాహ్నం జమ్మలమడుగు డీఎస్పీ కార్యాలయ ఆవరణలో విలేకరుల సమావేశాన్ని నిర్వహించారు. ఈ సమావేశంలో అడిషనల్ ఎస్పీ మాట్లాడుతూ ఎన్నికలు సజావుగా జరిగేందుకు అన్ని ఏర్పాట్లు చేశామన్నారు. జమ్మలమడుగులో ఎన్నికల నోటిఫికేషన్ వచ్చినప్పటి నుంచి 632 కేసులకుగాను 3,342 మందికి బైండోవర్ చేశామన్నారు. అలాగే గ్రామాల్లో రౌడీషీటర్లకు కౌన్సెలింగ్ ఇచ్చామన్నారు. శనివారం సాయంత్రం 6 గంటల నుంచి పొలిటికల్ పార్టీ నేతల ప్రచారం ముగుస్తుందని, అప్పటి నుంచి ఎన్నికలు పూర్తయ్యే వరకు 144 సెక్షన్ అమలులో ఉంటుందన్నారు. ఎన్నికల్లో 144 సెక్షన్ అమలులో ఉన్నప్పటి నుంచి ఎక్కడైనా రోడ్లపై, దుకాణాల వద్ద అయిదుగురు నిలబడినా చర్యలు ఉంటాయన్నారు. 315 పోలింగ్ కేంద్రాలకు 211 లొకేషన్లు ఏర్పాటు చేశామని, 126 సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలను గుర్తించామన్నారు. డీఎస్పీ యశ్వంత్ మాట్లాడుతూ ఇప్పటి వరకు 2 కేజీల బంగారు, 4 కేజీల వెండి, 2.13 కోట్ల నగదు సీజ్ చేసి జిల్లా అధికారులకు అప్పగించామన్నారు. 144 సెక్షన్ ఉన్నప్పటి నుంచి జమ్మలమడుగు పట్టణం, గ్రామాల్లో ఓటర్లను ప్రభావితం చేసేందుకు లిక్కర్ పంపిణీ చేసినా, తదితరవాటిపై కేసులు నమోదు చేస్తామన్నారు. ఈ ఎన్నికలకు మొత్తం 1100 మంది సిబ్బందితోపాటు అడిషనల్ ఎస్పీ, డీఎస్పీ, ట్రైనీ డీఎస్పీలతోపాటు ఎనిమిది మంది సీఐలు, 25 మంది ఎస్ఐలు బందోబస్తు ఏర్పాటు చేశామన్నారు. గతంలోకంటే ఈసారి ఎన్నికల కమిషన్ ఇచ్చిన నిబంధనలమేరకే ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు జమ్మలమడుగులో 49 రూట్లు, మొబైల్ వాహనాలు, 5 నుంచి 10 నిమిషాలలోపు ఎక్కడ ఘటన జరిగినా మొబైల్ వాహనాలు వెళ్లేందుకు ఏర్పాట్లు చేయడం జరిగిందన్నారు. ప్రజలు సహకరించాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో ట్రైనీ డీఎస్పీ శ్రీకాంత్, వారి సిబ్బంది పాల్గొన్నారు.



మాట్లాడుతున్న అడిషనల్ ఎస్పీ వెంకటరాముడు

పోరుమామిళ్ల..: పోరుమామిళ్లలో 144 సెక్షన్ ఉందని, ఎక్కడ కూడా గుంపులగా ఉండరాదని ఎస్ఐ మల్లిఖార్జునరెడ్డి హెచ్చరించారు. శనివారం రాత్రి ఆయన ప్రధాన రహదారుల్లో మైకు ద్వారా హెచ్చరికలు జారీ చేశారు. దుకాణాల వద్ద వ్యాపార సముదాయాల వద్ద ఎక్కుగా గుంపులు ఉండరాదని, వారి పనులు అయిన వెంటనే ఇక్కడ నుంచి వెళ్లిపోవాలన్నారు. గుంపులుగా ఉండినా శాంతియుత వాతావరణాని కి భంగం వాట్లించినా చర్యలు తీవ్రంగా ఉంటాయని హెచ్చరించారు.

ఎన్నికల పక్రియకు ఏర్పాట్ల పరిశీలన

జమ్మలమడుగు, మే 11: జమ్మలమడుగు నియోజకవర్గంలో మే 13వ తేదీ జరిగే ఎన్నికల ఏర్పాట్లను శనివారం రిటర్నింగ్ అధికారి శ్రీనివాసులు పరిశీలించారు. ఎన్నికల డిస్ట్రిబ్యూషన్ సెంటర్‌ను పరిశీలించి అధికారులతో ఆయన మాట్లాడారు. 12వ తేదీ ఆదివారం ఉదయం సిబ్బంది హాజరుకావాలని మధ్యాహ్నం 1 గంట నుంచి వారికి కేటాయించిన పోలింగ్ స్టేషన్లకు బస్సులు పంపిస్తామన్నారు. ఎన్నికల సిబ్బంది తప్పనిసరిగా ఉదయానికే డిస్ట్రిబ్యూషన్ కేంద్రం జమ్మలమడుగులోని ముద్దనూరు రోడ్డులో ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాల ప్రాంగణంలోకి చేరుకోవాలని రిటర్నింగ్ అధికారి తెలిపారు.



ఎన్నికల ఏర్పాట్లను పరిశీలిస్తున్న రిటర్నింగ్ అధికారి శ్రీనివాసులు

నిను వీడని నీడను నేనే..!

- రాచమల్లును రాజకీయంగా వెంటాడుతున్న నందం సుబ్బయ్య హత్య
- ఇసుక, భూదందాలు ప్రశ్నించినందుకు కొడవళ్లతో నరికివేత
- సుబ్బయ్య హత్యతో బీసీలలో గూడుకట్టుకున్న ఆగ్రహం
- రేపటి ఎన్నికల్లో చూపనున్న హత్యాకాండ ప్రభావం

ప్రొద్దుటూరు, మే 11: ప్రొద్దుటూరులో బీసీ నేత, టీడీపీ అధికార ప్రతినిధి నందం సుబ్బయ్య దారుణ హత్య 'నిను వీడని నేనే' అన్నట్టుగా రాచమల్లును వెంటాడుతోంది. ఆయన రాజకీయ ఎదుగుదలకు చెక్‌పెట్టేలా ఉంది. మూడేళ్లక్రితం జరిగిన ఈ హత్య ఇప్పుడు ఎన్నికల్లో ప్రధాన అస్త్రంగా మారింది.

వైసీపీ అధికారంలోకి వచ్చినప్పటి నుంచే ప్రొద్దుటూరులో ఎమ్మెల్యే రాచమల్లు ప్రసాద్‌రెడ్డి ఆయన బావమరిది బంగారురెడ్డి, సోదరుడు కిరణ్‌రెడ్డిల ఇసుక, భూదందాలు పెరిగిపోయాయి. అధికారాన్ని అడ్డు పెట్టుకుని ఇసుక దందాను బంగారురెడ్డి యథేచ్ఛగా సాగించారు. రాచమల్లు అన్న కిరణ్‌రెడ్డి ప్రొద్దుటూరు చుట్టూ వున్న వందలాది ఎకరాల భూములను, వివిధ సామాజిక వర్గాలకు చెందిన భూములను రకరకాలుగా పరోక్ష ప్రత్యక్ష బెదిరింపులకు గురిచేసి గుంజుకున్నారనే ఆరోపణలున్నాయి. వీటన్నింటిని బినామీల పేర పెట్టి అక్రమ లేఅవుట్‌లు వేసి వాటిని విక్రయించి వందల కోట్లు అక్రమంగా ఆర్జించారని తీవ్ర ఆరోపణలు వెల్లువెత్తాయి. ఈ ఆరోపణలన్నింటిని టీడీపీ జిల్లా అధికార ప్రతినిధి బీసీ నాయకుడు నందం సుబ్బయ్య కొన్ని ఆధారాలతో సహా 28 డిసెంబరు 2020న శివాలయం సర్కిల్లో నిరసన కార్యక్రమంలో బహిర్గతం చేశారు. కొందరు రాచమల్లు ఇంట్లో పనిచేసేవారి పేరిట, ప్రైవేటు గన్‌మెన్‌ల పేరిట పెట్టిన విలువైన భూముల సంగతి గురించి వెల్లడించారు. అంతకు కొద్దిరోజుల ముందు ఆయన తిరుమల కొండమీద నుంచి సోషల్ మీడియాలో సెల్ఫీ వీడియోలలో రాచమల్లు ప్రసాద్‌రెడ్డి పైడిపాలెం భూముల నష్టపరిహారంలో గోల్‌మాల్ చేసి అక్రమంగా డబ్బులు సంపాదించిన దగ్గరినుంచి రాచమల్లు రెండవసారి ఎమ్మెల్యేగా అయిన తరువాత ఆయన ఆస్తుల సంగతిపై చర్చను లేవనెత్తారు. ఒకవైపు నందం సుబ్బయ్య సోషల్‌మీడియా ఆరోపణలపై వైసీపీ నేతల్లో అలజడి మొదలై అతనిపై దాడికి పలువిధాల ప్రయత్నించినట్లు ఆయనే మీడియా ఎదుట వెల్లడించారు. ఇంటి వద్ద ఉంటే ఇంటిదగ్గర బయట ఉంటే బయట రెక్కీచేసినట్లు తెలిపారు. ఈ రెక్కీపై పోలీసులకు సైతం ఫిర్యాదు చేసినట్లు ఆయనే మీడియా ఎదుట వెల్లడించారు. కానీ 28 డిసెంబరు 2020న శివాలయం సర్కిల్లో రాచమల్లు అక్రమ ఆస్తుల బినామీలతో సహా బహిర్గతం చేయడమే అతని ప్రాణాలకు వెంటనే ముప్పు తెచ్చిందని విశ్లేషకులు భావిస్తున్నారు. అంతేకాకుండా అప్పటి మున్సిపల్ కమిషనర్‌గా ఉన్న రాధ అవినీతి అక్రమాలపై ఆమెకు వైసీపీ నేతలతో ఉన్న సంబంధాలపై నందం సుబ్బయ్య ప్రైవేటు సంభాషణల్లో బహిరంగంగా వ్యాఖ్యానించడం కూడా హత్యకు దారితీసిందని మున్సిపాలిటీలో ఉద్యోగవర్గాలు, ప్రొద్దుటూరులో రాజకీయాలను దగ్గరగా పరిశీలిస్తున్న వారంతా భావించారు. రాజకీయాల్లో ఇలాంటి ఆరోపణలు ప్రత్యారోపణలు ఉంటాయని ఇవన్నీ సహజమని, దీన్ని వైసీపీ నేతలు ఖండించడం గానీ తిప్పికొట్టడం కానీ చేయకుండా వారి అనుచర వర్గాలతో నేరుగా అతన్ని బెదిరిస్తూ సోషల్ మీడియాలో పోస్టులు పెట్టించారు. ఇవన్నీ అప్పటి పోలీసులు సీరియస్‌గా తీసుకుని ఉంటే నందం సుబ్బయ్య హత్య జరిగేది కాదని పలువురు భావిస్తున్నారు. అంతేకాకుండా నందం సుబ్బయ్యను ఒక ప్లాను ప్రకారం రామేశ్వరం లేఅవుట్‌లోకి అప్పటి కమిషనర్ రాధ రప్పించినట్లు ఆరోపణలు వెల్లువెత్తాయి. ఈ హత్యకు కొన్ని నిమిషాల ముందు నందం సుబ్బయ్య ఎవరెవరితో మాట్లాడారు సెల్‌ఫోన్‌లో అతను ఫేస్‌బుక్ లైవ్‌లో ఆ ప్రాంతంలో ఉన్నది అతని ఫేసు బుక్ ఫ్రెండ్స్ అంతా చూశారు. అది రికార్డు అయింది. అయితే ఆ తరువాత నందం సుబ్బయ్యపై దాడి హత్య జరిగాక సెల్‌ఫోన్ ఏమైంది అందులో వున్న కీలక సాక్ష్యాలు ఏమయ్యాయనేది పోలీసులు ఎక్కడా విచారణలో బహిర్గతం చేయలేదు. దీనిపై ఏ మాత్రం విచారణ చేపట్టకుండా లొంగిపోయిన నిందితులు ఇచ్చిన స్టేట్‌మెంట్‌ను హత్యకు కారణంగా చెప్పి పోలీసులు చేతులు దులుపుకున్నారనే ఆరోపణలు ఉన్నాయి.



బంకుల వద్ద స్వేచ్ఛగా మాట్లాడలేని స్థితి

వైసీపీ అధికారంలోకి వచ్చిన రెండేళ్లలోనే ఈ దందాలు తారాస్థాయికి చేరుకున్నాయి. నందం సుబ్బయ్య హత్య తరువాత అధికార పార్టీ ఎమ్మెల్యే రాచమల్లు ఆయన బావమరిది బంగారురెడ్డిలు నేరుగా ప్రజలను హెచ్చరిస్తూ వ్యాఖ్యానాలు చేశారు. టీ బంకుల వద్ద మాట్లాడుకునే వారికి అని నేరుగా ప్రజలను హెచ్చరిస్తూ విమర్శలు ఎక్కుపెట్టారు. దీంతో ప్రజలు అప్పటి నుంచి నేరుగా బంకుల వద్ద కూడా స్వేచ్ఛగా వారిని గురించి మాట్లాడలేని పరిస్థితి ప్రొద్దుటూరులో నెలకొంది. ఆ భయాన్ని తమ రాజకీయంలో వ్యాపారాల్లో కాంట్రాక్టుల్లో పెద్ద ఎత్తున వాడుకోవడంతో వారికి తిరుగు లేకుండా పోయిందనే అభిప్రాయం ప్రొద్దుటూరులో ఏర్పడింది.

సుబ్బయ్య హత్యతో బీసీలలో గూడుకట్టుకున్న ఆగ్రహం

నందం సుబ్బయ్య ఎలాంటి ఆరోపణలైనా చేసివుండవచ్చు గానీ అతన్ని హత్యచేసేంత నేరం ఏమి చేశాడని ప్రజల్లో వైసీపీ నేతలపై తీవ్రమైన ఆగ్రహం వ్యక్తమైంది. ముఖ్యంగా బీసీలలో ఈ హత్య ప్రభావం తీవ్రంగా ఉంది. నందం సుబ్బయ్యను రాజకీయంగా ఎదుర్కోలేనంత పిరికి వారా వైసీపీ వారు అని ప్రజల్లో నాడు చర్చజరిగింది. హత్యచేసిన అసలు నిందితుల పేర్లు కేసులో పెట్టక పోవడం, హత్యను కళ్లారా చూసిన వందలాది మందికి అది ఎవ్వరు చేశారు, ఎవరు చేయించారనేది బహిరంగ రహస్యంగా మారింది. ఇంత అన్యాయమా.. పట్టపగలు హత్యచేసినా కేసులేకుండా దర్జాగా తిరుగుతూ అధికారాలను వెలగబెట్టడంపై అందరూ నివ్వెరపోతున్నారు. ఈ రోజు హత్యకేసులో తప్పించుకోవచ్చు గానీ ఎప్పుడో ఒకప్పుడు మాత్రం వీరికి శిక్షతప్పదని భావించారు.



హత్య జరగడానికి 10 నిమిషాల ముందు నందం సుబ్బయ్య తీసుకున్న సెల్ఫీ, (అతని వెనుక జగనన్న లేఅవుట్ పనులు జరుగుతున్న దృశ్యం)

హైకోర్టును ఆశ్రయించిన బాధితులు

ఈ కేసులో అసలు నిందితులను చేర్చాలంటూ నందం సుబ్బయ్య భార్య అపరాజిత హైకోర్టును ఆశ్రయించారు. ఈ కేసును సీబీఐకి కూడా అప్పగించి విచారించాలని కోర్టులో వాదనలు నడుస్తున్నాయి. స్థానిక పోలీసులు చార్జ్ షీటు వేసినప్పటికి హైకోర్టులో ఆ కేసు పెండింగ్‌లో ఉండటం వలన విచారణ సైతం వాయిదా పడిందని నందం సుబ్బయ్య కుటుంబసభ్యులు తెలిపారు. సాక్షులను విచారించే ప్రక్రియ కూడా వాయిదా పడింది. మూడేళ్ల కిందట జరిగిన నందం సుబ్బయ్య కిరాతక హత్య ప్రభావం రేపటి ఎన్నికలలో పెద్ద ఎత్తున ఉంటుందని పలువురు రాజకీయ విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు. ముఖ్యంగా ప్రొద్దుటూరులో శాంతియుత వాతావరణం కోరుకునే వర్గాలన్నీ నందం సుబ్బయ్య బహిరంగ హత్య కాండపై నాడు తీవ్రంగా కలత చెందాయి. ఆ వర్గాల ప్రజానీకం అన్నీ మరిచిపోయి హంతకులకు మళ్లీ ఓట్లే యడం అనేది.. మానవత్వం ఉన్న వారు ఎవ్వరూ చేయ రనే అభిప్రాయం ప్రొద్దుటూరు ప్రజల్లో వ్యక్తమవుతోంది.

కన్న కొడుకును కడతేర్చిన తండ్రి





తండ్రి చేతిలో మృతిచెందిన బాలుడు, మృతదేహం వద్ద దీనంగా ఉన్న తల్లి, (ఇన్‌సెట్లో) పోలీసుల అదుపులో నిందితుడు సురేష్

- వేంపల్లె జగనన్న కాలనీలో దారుణం
- కేసు నమోదు చేసి తండ్రిని అరెస్టు చేసిన పోలీసులు



వేంపల్లె, మే 11: ముక్కుపచ్చలారని చిన్నారిని కన్న తండ్రే కర్కోటకుడిలా మారి కడతేర్చాడు. తండ్రి భుజాలపై ఆడు కోవాల్సిన అభం శుభం తెలియని ఆ చిన్నారిని సైకో తండ్రి చేతులారా పొట్టనపెట్టుకున్నాడు. ఒకటిన్నర సంవత్సరాల కుమారుడు శ్రీనివాసులు హతమయ్యాడు. వేంపల్లె రాజీవ్ నగర్ కాలనీ సమీపంలో నూతనంగా నిర్మించిన జగనన్న కాలనీలో శనివారం ఈ దారుణ ఘటన జరిగింది. సీఐ చాంద్‌బాష, బంధువులు, స్థానికులు వివరాల మేర కు... సురేష్ బేల్దారి పని, చీనీ కాయల లోడు కూలి పనులకు వెళ్లేవాడు. రాయచోటి రెడ్డివారిపల్లెకు చెందిన పుట్టు మూగ సంధ్యతో నాలుగేళ్ల క్రితం అతనికి వివాహమైంది. వీరికి ఏడాదిన్నర సంవత్సరం ఉన్న బాలుడు ఉన్నాడు. రాజీవ్‌నగర్ కాలనీ సమీపంలో నూతనంగా నిర్మించిన జగనన్న కాలనీలో నివాసముంటున్నాడు. మద్యానికి బానిసైన సురేష్ తరచూ భార్యతో, తల్లి దండ్రులతో గొడవపడేవాడు. ఒక్కోమారు సైకోలా వ్యవహరించేవాడు. శనివారం మద్యం మత్తులో కొడుకు శ్రీనివాసులు గొంతు నులిమి చంపేశాడు. బాలుడిని గమనించిన నాయనమ్మ కేకలు వేస్తూ స్థానికులను పిలిచి ప్రభుత్వ వైద్యశాలకు తరలించారు. అప్పటికే మృతిచెందినట్లు వైద్యులు తెలపడంతో ఆమె తల్లడిల్లింది. బాలుడి మృతితో తల్లి సంధ్య అర్థంకాని పరిస్థితుల్లో అయోమయ చూపులతో దీనంగా కనిపించింది. బంధువులు కన్నీరుమున్నీరుగా విలపించగా... చిన్నారిని పొట్టన పెట్టుకున్న తండ్రిని పోలీసులు అదుపులోకి తీసుకొని అరెస్టు చేశారు. కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు సీఐ తెలిపారు.

అసుర పాలనకు అంతం పలకండి

- ఓటర్లకు విజ్ఞప్తి చేసిన టీడీపీ ఎమ్మెల్యే అభ్యర్థి నంద్యాల వరదరాజులరెడ్డి



మాట్లాడుతున్న టీడీపీ ఎమ్మెల్యే అభ్యర్థి వరదరాజులరెడ్డి

ప్రొద్దుటూరు, మే 11: రాష్ట్రంతో పాటు ప్రొద్దుటూరులో అసుర పాలనకు అంతం పలకాలని టీడీపీ ఎమ్మెల్యే అభ్యర్థి నంద్యాల వరదరాజులరెడ్డి పేర్కొన్నారు. శనివారం టీడీపీ కార్యాలయంలో ఆయన మాట్లాడుతూ ప్రొద్దుటూరులో టీడీపీ అభ్యర్థిగా తనను గెలిపిస్తే రాచమల్లు ఆయన కుటుంబం సాగించిన భూదందాలు అక్రమాలపై రిటైర్డ్ జడ్జితో న్యాయవిచారణ జరిపించి బాధితులకు న్యాయం చేసేందుకు కృషి చేస్తానన్నారు. దోషులను ప్రజా కోర్టులో నిలబెడతానని, ఆర్థిక నేరగాడైన రాచమల్లు ఆటలు కట్టిస్తానన్నారు. ప్రొద్దుటూరులో లంచగొండితనాన్ని అరికట్టే ప్రయత్నం చేస్తానని తెలిపారు. ప్రభుత్వ కార్యాలయాల్లో అవినీతి రహితంగా, పారదర్శకంగా సేవలు అందించేందుకు కృషి చేస్తానన్నారు. జగన్‌కు ఒక్కసారి అధికారం ఇచ్చినందుకే రాష్ట్రాన్ని అధోగతి పాలు చేశారని, జిల్లాలో స్టీలు ఫ్యాక్టరీకి రెండు సార్లు శంకుస్థాపనలు చేశారని ఎద్దేవా చేశారు. కానీ ఒక్క ఇటుక రాయి పేర్చలేదన్నారు. అన్నమయ్య ప్రాజెక్టు కొట్టుకు పోయి ఎందరో మరణాలకు కారణమైతే నేటికీ ఆ డ్యామ్‌ను తిరిగి నిర్మించలేదన్నారు. గత ప్రభుత్వంలో ఇసుక ఉచితంగా అందిస్తే నేడు జగన్ ప్రభుత్వంలో ఇసుకను వ్యాపారంగా మార్చి వైసీసీ నేతలకు ప్రధాన ఆదాయ వనరుగా మార్చారన్నారు. ల్యాండ్ టైటిలింగ్ చట్టం చాలా దుర్మార్గమైనదని, తమ ఆస్తులు అమ్ముకోవాలన్నా తహసీల్దారు అనుమతులు కావాలని తెలిపారు. ఈ దేశంలో ఎక్కడా అమలు చేయని చట్టం రాష్ట్రంలో జగన్ అమలు చేస్తున్నారని ఆరోపించారు. ఇప్పటికే రైతుల పాసుబుక్కులపై జగన్ బొమ్మలు వేయడంపై రాష్ట్రంలో తీవ్రమైన అభ్యంతరం వ్యక్తమైందన్నారు. అందుకే రాచరిక జగన్, రాచమల్లు పాలనను అంతం చేయడానికి ప్రతి ఓటరు విజ్ఞతతో తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని సూచించారు. సమావేశంలో కౌన్సిలర్ మురళీధర్‌రెడ్డి, చల్లారాజగోపాల్ యాదవ్, ధనిరెడ్డి శ్రీధర్‌రెడ్డి పాల్గొన్నారు.

ఎన్నికల నిర్వహణకు చర్యలు



మిట్స్ ఇంజనీరింగ్ కళాశాలలో రిసెప్షన్ కేంద్రాన్ని పరిశీలిస్తున్న కలెక్టర్ అభిషిక్త్ కిశోర్

కురబలకోట, మే 11: జిల్లాలో ప్రశాంతంగా ఎన్నికల నిర్వహణకు కట్టుదిట్టమైన చర్యలు చేపట్టినట్లు కలెక్టర్ అభిషిక్త్ కిశోర్ పేర్కొ న్నారు. శనివారం మండలంలోని అంగళ్లు సమీపంలోని మిట్స్ ఇంజనీరింగ్ కళాశాలలో స్ట్రాంగ్ రూములను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ స్ట్రాంగ్ రూముల వద్ద పటిష్ట భద్రతను పకడ్బం దీగా ఉంచడంతో పాటుగా ఎటువంటి లోటు పాట్లు ఉండకుండా జాగ్రత్తలు తీసుకోవాల న్నారు. ఈ ప్రాంతంలో గట్టి బందోబస్తును ఏర్పాటు చేయాలని అధికారులను ఆదేశిం చారు. పోలింగ్‌కు సంబంధించి సామాగ్రిని పకడ్బందీగా అందజేయాలన్నారు. ఎన్ని కలకు సంబంధించి దాదాపుగా అన్ని ఏర్పాట్లు పూర్తి చేశామన్నారు.

సొంత ఊర్లకు వెళ్లటానికి ప్రయాణికుల ఇక్కట్లు



సొంత ఊర్లకు వెళ్లటానికి ఆర్టీసీ బస్టాండ్‌లో వేచివున్న ప్రయాణికులు

మదనపల్లి అర్బన్, మే 11: సార్వత్రిక ఎన్నికల్లో తమ ఓటు హక్కు వినియోగించుకోవడానికి సొంత ఊర్ల కు బయలుదేరిన ప్రయాణికులు సమయానికి బస్సుల్లేక తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు. బెంగళూరు నుంచి వివిధ ఉద్యోగాల్లో స్థిరపడిన ఏపీ ప్రయాణికులు తమ సొంత ఊర్లకు 13వ తేదీ ఓటు వేయటానికి రావడంతో సమస్యలు ఎదుర్కొన్నారు. బస్సులు అందుబాటులో లేని కారణంగా బస్సు టాప్ పై ప్రయాణం చేయాల్సి వచ్చింది. ఉదయం నుంచి మదనపల్లె ఆర్టీసీ బస్టాండ్‌లో గంటల కొద్ది బస్సుల కోసం ప్రయాణికులు నిరీక్షించారు. సుదూర ప్రాంతాల నుంచి సొంతూర్లు చేరుకోడానికి ప్రయాణికులకు ఇబ్బందులు తప్పడం లేదు. ప్రభుత్వం ఇలాంటి వారికోసం అధికంగా సర్వీసులను ఏర్పాటు చేయలేకపోయింది. దీంతో చేసేది లేక కొందరు అధిక చార్జీలు వెచ్చించి ప్రైవేటు వాహనాలలో ప్రయాణం చేశారు.

బస్సు ఢీకొని గుర్తు తెలియని వ్యక్తి దుర్మరణం

మదనపల్లె అర్బన్, మే 11: మదనపల్లె పట్టణంలోని వారపు సంత వద్ద బస్సు ఢీకొని గుర్తు తెలియని వ్యక్తి అక్కడికక్కడే దుర్మరం చెందాడు. ఈ సంఘటన శనివారం రాత్రి మదనపల్లెలో చోటు చేసుకుంది. మృతి చెందిన వ్యక్తి వయస్సు సుమారుగా 45 ఏళ్లు ఉంటుందని స్థానికులు పేర్కొంటున్నారు. విషయం తెలుసు కున్న రెండో పట్టణ ఎస్ఐ వెంకటసుబ్బయ్య మృతదేహాన్ని పరిశీలించి, పంచానామాకు జిల్లా ఆస్పత్రికి తరలించారు. కేసునమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు. మృతుడు ఎవరికైనా తెలిసి ఉంటే కుటుంబ సభ్యులకు లేదా పోలీసులకు వివరాలు తెలపాలని ఎస్ఐ కోరారు.

ఓటు హక్కు స్వేచ్ఛగా వినియోగించుకోవాలి : ఎస్పీ



కోగటంలో ప్రజలతో మాట్లాడుతున్న ఎస్పీ

కమలాపురం రూరల్, మే 11: ప్రజలు ఎలాంటి ప్రలోభాలు, భయానికి లోను కాకుండా తమ ఓటు హక్కును స్వేచ్ఛగా వినియోగించుకోవాలని ఎస్పీ సిద్ధార్థ కౌశల్ పిలుపునిచ్చారు. శనివారం కమలాపురం అసెంబ్లీ నియోజకవర్గ పరిధిలో క్రిటికల్ గ్రామాలుగా గుర్తించిన మాచిరెడ్డిపల్లె, దేవరాజుపల్లె, కంచనగారిపల్లె, కోగటం, ఉరుటూరు గ్రామాలను ఎస్పీ సందర్శించి పరిశీలించారు. ఈ సందర్భంగా గ్రామస్తులతో మాట్లాడారు. ప్రజలు స్వేచ్ఛగా ఓటు వేసేందుకు జిల్లా పోలీసుశాఖ అన్ని ఏర్పాట్లను చేస్తుందని, ఎవరి ప్రలోభాలు, బెదిరింపులకు భయపడవద్దని పోలీసుశాఖ అండగా ఉంటుందని భరోసా కల్పించారు. పోలింగ్ జరిగే సమయంలో ఎవరైనా ఘర్షణలకు దిగడం కానీ పోలింగ్ బూత్‌లలో అల్లరి చేయడం కానీ చేస్తే పరిణామాలు తీవ్రంగా ఉంటాయన్నారు. కొంతమంది కావాలనే అల్లర్లు సృష్టిస్తారని, ఎవరైనా ప్రలోభాలు, బెదిరింపులకు గురిచేస్తే పోలీసులకు సమాచారం ఇవ్వాలని సూచించారు. ఈ కార్యక్రమంలో వల్లూరు ఎస్ఐ వెంకటరమణ, కమలాపురం ఎస్ఐ రుషికేశవరెడ్డి, వీఎన్‌పల్లె ఎస్ఐ వెంకటరెడ్డి, సిబ్బంది ఉన్నారు.

మద్యం కోసం మందుబాబుల చిందులు

గుర్రంకొండ, మే 11: గుర్రంకొండ మద్యం దుకాణం వద్ద మందుబాబులు శనివారం మద్యం సక్రమంగా ఇవ్వలేదంటూ గొడవపడ్డారు. దుకాణంలో పని చేసే సిబ్బంది కొందరికి మాత్రం ఇష్టానుసారంగా మద్యం ఇస్తున్నారంటూ మందుబాబులు చిందులేశారు. ఈ క్రమంలో మద్యం ప్రియులు రాజకీయ పలుకుబడి ఉన్నవారికి మాత్రం పదుల సంఖ్యలో మద్యం బాటిళ్లను ఎలా ఇస్తారంటూ మందుబాబులకు సిబ్బందికి మధ్య వాగ్వివాదం జరిగింది. ఈ నేపథ్యంలో విషయం పోలీసులకు తెలియడంతో దుకాణం వద్దకు చేరుకుని మందుబాబులను అక్కడ నుంచి పంపే శారు. దుకాణంలో పని చేసే సిబ్బంది దళారులకు ఇష్టానుసారంగా మద్యం ఇచ్చి పంపుతున్నారని ఎస్ఐ శ్రీనివాసులు దృష్టికి తీసుకొచ్చారు. మద్యం అమ్మకాలు సరిగా చేయాలని ఆయన సిబ్బందికి సూచించారు.



మద్యం దుకాణం వద్ద గొడవపడుతున్న మందుబాబులు

ఎన్నికల వేళ కూలీలకు డిమాండ్

మదనపల్లెటౌన్, మే 11: ఎన్నికల వేళ కూలీలకు బాగా డిమాండ్ పెరిగింది. అదేంటి ప్రచారాలు అయిపోయాయి కదా ఇంకా కూలీలకు డిమాండ్ ఏమిటను కుంటున్నారా.. అవును నిజమండి మదనపల్లె నియోజకవర్గంలో పలుచోట్ల మల్లెమొగ్గల తోటలు ఉన్నాయి. ఉదయం వెలుతురు వస్తూనే తోటల్లో దిగే కూలీలు మల్లెమొగ్గలు పీకి 9గంటలకు ఇంటికి చేరుకుంటారు. కాని రెండు రోజులుగా మల్లెమొగ్గలు పీకడానికి కూలీలు సరిగ్గా రావడం లేదని తోటల యజమానులు గగ్గోలు పెడుతున్నారు. దీనికి కారణం ఉందండోయ్.. గత రెండు రోజులుగా రెండు ప్రధాన పార్టీలు ఓటర్ల ఇంటింటికి తిరుగుతూ స్లిప్పులు ఇచ్చిన వారికి రూ.2వేల దాకా నగదు అందజేస్తున్నారు. ఈ నగదు కోసం కూలీ పనులకు కూడా వెళ్లకుండా ఇంటి వద్దనే వుండిపోతున్నారు.

నల్లగంగమ్మకు బీసీ నాయకుల పూజలు

పీలేరు, మే 11: నల్లారి సోదరుల విజయం కోసం పీలేరు-తిరుపతి మార్గంలోని నల్లగంగమ్మ ఆలయంలో శనివారం బీసీ హక్కుల పోరాట సమితి నాయకులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ పూజల్లో నల్లారి కిశోర్ కుమార్ రెడ్డి సతీ మణి నల్లారి తనూజా రెడ్డి, కోడలు నల్లారి షమారెడ్డి, కూతురు వైష్ణవి ప్రత్యేక అతిథులుగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా బీసీ హక్కుల పోరాట సమితి రాష్ట్ర అధ్యక్షుడు బోడె రాజశేఖర్ యాదవ్ మాట్లాడుతూ నల్లారి కిరణ్ కుమార్ రెడ్డి, నల్లారి కిశోర్ కుమార్ రెడ్డి విజయం సాధిస్తే చట్టసభల్లో రాష్ట్రంలోని బీసీల గొంతుకలవుతారన్నారు. రాజంపేట పార్లమెంటు సెగ్మెంటు, పీలేరు అసెంబ్లీ నియోజకవర్గంలోని బీసీలు నల్లారి సోదరులను ఆదరించి, తమ బంధువులు, స్నేహితుల ఓట్లు కూడా వేయించి మం చి మెజారిటీతో గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. అనంతరం నల్లారి సోదరుల విజయం కోసం 1116 కొబ్బరి కాయలు సమర్పించారు. ఈ కార్యక్రమంలో బీసీ హక్కుల పోరాట సమితి అన్నమయ్య జిల్లా అధ్యక్షుడు ఎద్దుల మహేశ్, పీలేరు నియోజకవర్గ అధ్యక్షులు చింతగింజల అశోక్ కుమార్, నాయకులు సుధారాణి, శ్రీకాంత్, శివ, భాను, తదితరులు పాల్గొన్నారు.